TIMES OF VARTHA (27-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/27/2024 6:27 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ బుధవారం, 27 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 112 పేజీలు 10 వెల : 6/-


## వంద కోట్లు సరే..

# రూ.12,400 కోట్ల మాటేమిటి?

- రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న
- అదానీకి తాము రెడ్ సిగ్నల్ వేస్తే.. సీఎం రెడ్‌కార్పెట్ వేశారంటూ ఎద్దేవా
- ముఖ్యమంత్రి అసహనంతో ఊగిపోతున్నారంటూ విమర్శలు
- ఢిల్లీకి 28 సార్లు వెళ్లి.. 28 పైసలు కూడా తేలేదంటూ వ్యాఖ్య



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయటం తోనే.. అదానీ ఫౌండేషన్ స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తీసుకోబోమంటూ ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటిం చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానిం చారు. తమ పార్టీ పదే పదే వెంటబడటం, ప్రశ్నించటంతో గత్యం తరం లేక ఆయన ఈ విరాళాన్ని తిరస్కరిస్తున్నామంటూ ప్రకటించాల్సి వచ్చిందని అన్నారు. 'వంద కోట్ల విరాళాన్ని తిరస్కరించామంటున్నారు సరే, కానీ అదానీ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాల మాటేమిటి?' అని సీఎంను సూటిగా ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో శాసనమండలిలో బీఆర్ఎస్ పక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, పొన్నాల లక్ష్మయ్య తదితరుల తో కలిసి కేటీఆర్ మాట్లాడారు. అదానీ విరాళం తిరస్కరించటానికి సంబంధించి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన సీఎం రేవంత్ తీవ్రమైన అసహనాన్ని ప్రదర్శించారని కేటీఆర్ ఈ సందర్భంగా విమర్శిం చారు. ఆయన తీవ్రమైన నిరాశా,

# అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్



- రూ.24 కోట్ల విలువ చేసే 120 కేజీల నిషేధిత ఏపీడ్రేన్, మెఫీడ్రోన్ డ్రగ్స్ సీజ్
- బొంబాయి మార్కెట్లో సీజ్ చేసిన డ్రగ్స్ విలువ సుమారు 100 కోట్లు
- గతంలో మూతపడ్డ శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ ఫ్యాక్టరీలో కెమిస్ట్ నిపుణులతో గుట్టుగా డ్రగ్స్ తయారీ
- బొంబాయి, హైదరాబాద్ నగరాలకు చేరవేస్తుండగా గూడూరు టోల్ గేట్ దగ్గర మాటు వేసి మెరుపు దాడి
- రెండు హుండాయ్ వెర్నా, నాలుగు సెల్ ఫోన్లు ముగ్గురు నిందితుల అరెస్ట్‌లిద్దరు పరారీ
- రాజేష్ చంద్ర రాచకొండ భువనగిరి జోన్ డిసిపి

9లో..

## కార్మిక, రైతు, ప్రజల జీవనోపాధిని రక్షించి

# ప్రైవేటీకరణ ఆపాలి



- కార్మిక రైతు ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భారీ నిరసన ర్యాలీ
- జిల్లా కేంద్రంలో నిరసన సభ, ధర్నా చౌక్ వరకు కార్మిక, కర్షక ర్యాలీ

4లో..

# రాజ్యాంగం 'నిరంతరం పారే ఏరు'

- భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దీపిక : ప్రధాని మోడీ
- సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం




**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం రాజ్యాంగాన్ని 'సజీవ ఏరు'గా శ్లాఘించారు. భారత్ పరివర్తన సమయంలో ముందుకు సాగుతున్నప్పుడు అది 'మార్గదర్శక కిరణం'గా ఉపకరించిందని ప్రధాని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామిక దీపిక అని అభివర్ణించారు. సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన మోడీ ముంబయి ఉగ్ర దాడి హతులకు నివాళి అర్పించారు. దేశ భద్రతను సవాల్ చేసే ఉగ్ర మూకలు అన్నిటికీ గట్టి గుణపాఠం చెప్పాలన్న దేశం కృతనిశ్చయాన్ని ప్రధాని పునరుద్ఘాటించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో రాజేంద్ర ప్రసాద్ ముగింపు ఉపన్యాసంలో వాడిన మాటలను మోడీ గుర్తు చేస్తూ, స్వప్రయోజనాలకు మించి దేశ ప్రయోజనాలను కాపాడు నిజాయతీ వ్యక్తుల బృందం కన్నా భారత్‌కు ఏదీ అక్కరలేదని అన్నారు. "దేశమే ముందు' అన్న సెంటిమెంట్ రానున్న శతాబ్దాలకు రాజ్యాంగాన్ని సజీవంగా నిలుపుతుంది' అని ఆయన సూచించారు. రాజ్యాంగాన్ని ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో అమలుపరచినట్లు, అక్కడ మొదటిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించినట్లు మోడీ తెలియజేశారు. 'భారత్ ఆకాంక్షలు, భారత్ కలలు కాలం గడిచే కొద్దీ కొత్త పుంతలు తొక్కుతాయని మన రాజ్యాంగ నిర్మాతలకు తెలుసు.

# కేసీఆర్ 'దీక్షదివస్' ప్రజల బ్రహ్మాస్త్రం



2లో..

# జర్నలిస్టులకు భూ కేటాయింపులు రద్దు బాధాకరం

- జర్నలిస్టులకు బిఆర్ఎస్, కాంగ్రెస్ అన్యాయం చేశాయి
- బిజెపి అధికారంలోకి వస్తే అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జర్నలిస్ట్‌ల హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం ఉందని తెలిపారు. అలాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, జర్నలిస్టులతో కలిసి మహెూద్యమానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అయితే జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జెఎన్‌జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుపై మంగళవారం స్పందించిన బండి సంజయ్ హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని, అయితే అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని అన్నారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆ ప్రకటనలో వాపోయారు.

TIMES OF VARTHA (27-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/27/2024 6:27 AM Page 2



## పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

రాజ్యాంగ దినోత్సవాన్ని సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని మంజూష మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా భారత రాజ్యాంగం ఒకే కుటుంబంగా ఉండేవిధంగా రూపొందించిందని వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, గంధపు సాయిలు, దండు రాజ్ కుమార్, గాండ్ల అబ్బాయ్య, అరుణ్ కుమార్, సంతోష్ యాదవ్, విట్టల్ కామ్లే, సుధారాణి, విజయలక్ష్మి, కోపూరి సంగీతరావు, తది తరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం

**అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసిన**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**ప్రతిజ్ఞ చేసిన కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**





భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సమక్షంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజా స్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరుల ందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన – వీటి స్వాతంత్ర్యవ ును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చు టకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని' ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రతిజ్ఞ చేయడానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చలో పార్లమెంట్ కు బయలుదేరిన జిల్లా ఏఐపీఎస్‌యు నాయకులు




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఈనెల 28న ఏఐపీఎస్‌యు విద్యార్థి సంఘం, యువజన, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ చలో పార్లమెంట్ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. విద్యా, ఉపాధి, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయడాన్ని, అదేవిదంగా ప్రజా వ్యతిరేక విధానాన్ని మానుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడుకోవాలంటే కొఠారి కమిషన్ ప్రకారం మొత్తం కేంద్ర బడ్జెట్లో విద్య రంగానికి 10 శాతం నిధులు కేటాయించాలి కానీ ప్రతి ఏటా 2–3శాతం కంటే ఎక్కువ కేటాయించడం లేదని అన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు విద్యారంగాన్ని ధారా దత్తం చేసేందుకే ఈ నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చినట్లు అన్నారు. విద్యార్థుల మేధావుల అభిప్రాయం తీసుకోకుండా నేరుగా ఎన్ ఈ పి – 2020 అమలు చేయడం దారుణమని అన్నారు. వెంటనే నూతన జాతీయ విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని, చరిత్రను వక్రీకరిస్తూ చేస్తున్న ఎన్సీఈఆర్ సిలబస్ మార్పులను ఆపాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ నిధులను తగ్గించి నిర్వీర్యం చేసే కుట్రను మానుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్ లో కోతలు విరమించుకోవాలని, అదేవిధంగా విద్యా కాషాయీకరణ కుట్రను మానుకోవాలని, శాస్త్రీయ విద్యా విధానాన్ని బలపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు బి. సాయి కుమార్, నగర కార్యదర్శి సందీప్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాకూర్, ఆనంద్, శివ, రాజు, స్వామి తదితరులు కార్యక్రమంలో భాగస్వాములై చలో ఢిల్లీకి బయలుదేరారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా అంబేద్కర్‌కు ఘన నివాళులు..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం బోధన్ మండలం పెంట ఖుర్ద్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పెంటఖుర్ద్, అధ్యక్షులు కోర్బ శ్రీనివాస్,కార్యదర్శి గైని గంగాధరి,సలహా దారులు కుంటి రాములు,నాయకులు కోర్బ గోపి, బ్యాగర్ రమేష్,ప్రవీణ్, సుమన్, ఆనంద్, గ్రామ పెద్దలు శివ సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ 'దీక్షదివస్' ప్రజల బ్రహ్మాస్త్రం

**ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్**

**ఆయన పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం**

**ఇప్పుడు కాంగ్రెస్ పాలన మరో రాతియుగం**

**సీఎం రేవంత్ ది బూతులనోరు.. అబద్దాల కోరు**

**కాంగ్రెస్ కొమ్ముగాస్తున్న పోలీసులు**

**వారి పేర్లను పింక్ బుక్‌లో ఎక్కిస్తున్నాం**

**వచ్చేది మళ్లీ కేసీఆర్ సర్కారే..**

**అందరి లెక్కలు తేలుస్తాం**

**దీక్షదివస్ స్ఫూర్తితో పోరాడుదాం**

**దీక్షాదివస్' సన్నాహక సమావేశంలో**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**





నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన కేసీఆర్ 'దీక్షదివస్' చారిత్రక ఘట్టం ప్రజల చేతిలో తిరుగులేని బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఈనెల 29న చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ అని అభివర్ణించారు. నాడు తెలంగాణ ద్రోహులను తరిమికొట్టింది ఈ బ్రహ్మాస్త్రమేనాని, నేడు మళ్లీ చిట్టినాయుడి ముసుగులో ఉన్న ద్రోహులను తరిమికొట్టేది ఈ బ్రహ్మాస్త్రమే అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షా దివస్ చెరగని సంతకమయితే.. నేడు అనుముల రేవంత్ రెడ్డిది అంతులేని అవినీతి సంతకమన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను భుజానికెత్తుకొని ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధనకు కర్మ, కర్త, క్రియ అని ఆయన అభివర్ణించారు. "కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో" అనే నినాదంతో నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను, 36 పార్టీలను ఒప్పించి, మెప్పించిన గొప్పతనం కేసీఆర్ దన్నారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చితికి పోయిందన్నారు. మళ్లీ ఈ రోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అవే నిర్భంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తున్నాయన్నారు. ఆనాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ దీక్షా దివస్ స్ఫూర్తితో నేడు మళ్లీ రెండు జాతీయ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రజలపై ఉన్నదన్నారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం.. ఇప్పుడు కాంగ్రెస్ పాలన మరో రాతియుగం అని ఆయన మండిపడ్డారు.సీఎం రేవంత్ ది బూతులనోరు.. ఆయనొక అబద్దాల కోరు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నికృష్ట పాలనతో ఏడాదిలోనే అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర అసహనం కనిపిస్తోందన్నారు. సొంత నియోజకవర్గం కొడంగల్ లోనే రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతుంద్రని చెప్పారు. కాంగ్రెస్ కాలకేయుల చేతిలో ప్రజలు దగా పడ్డరు, రేవంత్ రెడ్డి కి దమ్ముంటే ప్రజలకు సమాధానమివ్వాలని జీవన్ రెడ్డి సవాల్ చేశారు. 2లక్షల రుణమాఫీని ఇంకా ఎందుకు పూర్తి చేయలేదు? రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా ఎందుకు ఇవ్వడంలేదు? ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న 12వేలు ఎందుకు ఇవ్వలేదు,పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ ఏమైంది?మీ ఏడాది పాలన అంత బాగుంటే అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి ఎందుకు వచ్చింది?వద్దురో నాయనా ఈ దగాకోరు కాంగ్రెస్ పాలన అంటూ ప్రజలు ఎందుకు భగ్గుమంటున్నారు?పురుగుల భోజనం తినలేమని గురుకుల పిల్లలు ఎందుకు వీధిన పడ్డారు? 48మంది విద్యార్థుల మృతిపై ఏం చెబుతారు? స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు ఎందుకు పోరాడుతున్నారు?ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎందుకు రోడ్లమీదు కొస్తున్నారు?రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు ఎందుకు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు? జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు ఎందుకు ఉద్యమిస్తున్నారు? డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు?నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎందుకు నీ పోలీసులతో లాఠీ దెబ్బలు తింటున్నారు?ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు ఎందుకు తిరగబడు తున్నారు? ఇండ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు ఎందుకు మర్ల బడుతున్నారు? మూసీ పరివాహక నివాసితులు కాంగ్రెస్ పాలనపై ఎందుకు శాపనార్థాలు పెడుతున్నారు? సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు ఎందుకు రోడ్లు ఎక్కారు? అమలు చేయలేక బీఆర్ఎస్ పై, కేసీఆర్ కుటుంబం పై తిట్ల పురాణం మొదలు పెట్టిండు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై ఆరాచకాలు పెరిగాయి, బీఆర్ఎస్ శ్రేణులపై దాడు లు చేస్తున్నారు, నన్ను కూడా వేధిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అరాచక శక్తులకు కొమ్ము కాస్తున్నారని, అందరి పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం అని, వచ్చేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే, అందరి లెక్కలు తేలుస్తాం అని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలుపుతూ.. పోవాలి కాంగ్రెస్.. మళ్లీ రావాలి కేసీఆర్ అంటూ దీక్షదివస్ స్ఫూర్తితో పోరాడుదాం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సర్కార్ ను తరిమికొడదాం అని జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్షా దీవాస్ జిల్లా ఇంఛార్జ్ ఫారుక్ హుస్సేన్, మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్ గౌడ్, మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు, సీనియర్ నాయకులు రాజారాం యాదవ్, రాంకిషన్ రావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్రం వచ్చిన రెండేళ్ల తర్వాత రాజ్యాంగం ఆమోదం

**ఏడాది పాటు ఈ వేడుకలు జరుపుకోవాలని కేంద్రం నిర్ణయించింది**

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి**

**బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత మన దేశానికి రాజ్యాంగం ఆమోదం లభించిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి, పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారీ మాట్లాడుతూ.. 1947లో స్వాతంత్రం లభించిన రెండేళ్ల తర్వాత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 నాటి రాజ్యాంగ పరిషత్ ఆమోదించి స్వీకరించారన్నారు. అనంతరం 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలను లోతుగా అధ్యయనం చేసి మన రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన తెలిపారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం అని, జాతి, దేశ సమగ్ర నిర్మాణానికి వెన్నుముఖ రాజ్యాంగం అన్నారు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2015 అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడ్డ మన భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 26 నంబర్ 2024 నుంచి 26 నంబర్ 2025 వరకు సంవత్సరం పాటు జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు హిందువులు అధిక సంఖ్యలో ఉన్న ఇతర మతాల వారి హక్కులకు ఎలాంటి ముప్పు ఏర్పడదని విశ్వసించి ఆనాడు రాజ్యాంగంలో ఎక్కడ కూడా సెక్యులర్ అనే పదాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ కమిటీ సభ్యులు చేర్చలేదన్నారు.1977 ఇందిరా గాంధీ రాజ్యాంగ సవరణ ద్వారా సెక్యులర్, సోషలిజం అనే రెండు పదాల్ని మూల పీఠికలో చేర్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ దేశంలో మెజార్టీ ప్రజలైన హిందువుల అస్తిత్వాన్ని, శ్రీ రాముడి అస్థిత్వాన్ని ప్రశ్నించినవారు, శ్రీ రామ మందిర నిర్మాణం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. కానీ శ్రీరాముడు, మాతా సీతాదేవి, లక్ష్మణుడు లంక విజయం తర్వాత అయోధ్యకు చేరుకున్న చిత్రం రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. అలాగే హనుమాన్ జీ చిత్రం కూడా రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు. అయినా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఎల్లప్పుడూ శ్రీ రాముడి అస్థిత్వాన్ని ప్రశ్నిస్తున్నారన్నారు. రాష్ట్రపతి పాలన విధించే ఆర్టికల్ 356ను కాంగ్రెస్ ప్రభుత్వం అనేకసార్లు వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించిందని వివరించారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కార్యాలయంపై ఇది దేశానికి పనికిరాని సంస్థ అన్నారని గుర్తు చేశారు. ఇది రాజ్యాంగ వ్యవస్థపై ప్రజల్లో అపనమ్మకం కలిగించే విధంగా మాట్లాడారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల్లో "భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది" అని అనడం భారత దేశ స్థిరత్వానికి, స్వాతంత్ర్యానికి భంగం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని వారి రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ సవరణలు చేసి ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించి న్యాయవ్యవస్థపైన దాడులు, ప్రజల స్వేచ్ఛల హరింపు చేసి లక్షల మంది రాజకీయ నేతలు, సామాన్య పౌరులు అరెస్టు చేయబడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆర్టికల్ 370, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించి జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగం, జాతీయ జెండా, పౌరుల ప్రత్యేక హక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం సంతూష్ఠీకరణ విధానాలను అవలంబించడం వలన కాశ్మీర్లో ఉగ్రవాదం పెరిగి దేశ భద్రతకు ముప్పు ఏర్పడిందన్నారు. కాశ్మీర్లో ఉన్న హిందువులు, కాశ్మీర్ పండితుల భద్రత, హక్కులను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదన్నారు. భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగం అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగ రూపకర్తలకు వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బి. ఆర్. శివ ప్రసాద్, నగ్గొల్ల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, నారాయణ యాదవ్, బద్దం కిషన్, సందీప్, ఇప్పాకాయల కిషోర్, గడ్డం రాజు, సంజీవ్, బాల కృష్ణ, సుక్క మధు, మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, పుట్ట విరెంధర్, సుదీర్, నరేష్, పొలిస్ శ్రీనివాస్, నిచ్చెంగ్ కృష్ణ, పద్మ రెడ్డి, రంజిత్, సాయి పవర్, పడాల భూపతి, మఠం పవణ్ తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరు వరకు ఇంటింటి సర్వే వివరాలు ఆన్లైన్ లో నమోదు పూర్తి

**పరిశీలనలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ / ధర్పల్లి**



అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతోందని, ఈ నెలాఖరు వరకు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ధర్పల్లి తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. సమాచార గోప్యతను పాటించాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని హితవు పలికారు. వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటింటి సర్వే 99 శాతం పూర్తయిందన్నారు. సర్వే సందర్భంగా సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్లో వేగవంతంగా నమోదు చేయిస్తున్నామని, ఇప్పటికే లక్ష పైచిలుకు గృహాలకు సంబంధించిన వివరాల నమోదు పూర్తయ్యిందని వివరించారు. అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఆన్లైన్లో వివరాల నమోదు జరుగుతోందని, ఈ నెలాఖరు డేటా ఎంట్రీని పూర్తి చేస్తామని తెలిపారు. తప్పిదాలకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణలో, ఎన్యూమరేటర్ల సమక్షంలో ఆపరేటర్లచే వివరాలు ఆన్లైన్ లో నిక్షిప్తం చేయిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ధర్పల్లి ఎంపీడీఓ బాలకృష్ణ, తహశీల్దార్ మాలతి తదితరులు ఉన్నారు.

## న్యాయవాది పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్**

**కోర్ట్ చౌరస్తా, ధర్నా చౌక్ వద్ద రాస్తారోకో చేసి నిరసన**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ న్యాయవాది ఖాసిం పై దాడి చేసిన దుండగులను శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సంఘటన పైన చర్చించి న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి అనంతరం కోర్టు చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా వద్దా మానవహారం చేసి రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాంబాద్ నగరంలో ల్యాండ్ మాఫియా పెరిగిపోయిందని, శాంతి భద్రతలకు విఘాతం జరుగుతుంది అని, గుడగిరి రాజ్యం ఎలుతుంది అని దీనిని అరికట్టి శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. న్యాయవాది ఖాసిం పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దుండగులను అరెస్టు చేసే వరకు ఆందోళన కార్యక్రమాన్ని విరమించేది లేదని, రాష్ట్ర వ్యాప్తంగా వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకు స్పందించిన అడిషనల్ డిసిపి బసవరెడ్డి జిల్లా కోర్టు వద్దకు వచ్చి న్యాయవాదులతో మాట్లాడి దాడి కేసులో హత్య యత్నం సెక్షన్ ఆల్టరేషన్ చేసే కోర్టులో మేమో దాఖలు చేశామని, అరెస్టుకు బృందాలను ఏర్పాటు చేశామని, కచ్చితంగా అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి, వసంతరావు, రాజు, సురేష్, పిల్లి శ్రీకాంత్, అయూబ్, పరుచూరి శ్రీధర్, భాస్కర్, పి వెంకటేష్, మాణిక్రాజ్ ఆశ నారాయణ రాజు, రవీందర్, విగ్నేష్, జైపాల్, జునేద్, ఇర్ఫాన్, జిషంత్, ఇంతియాజ్, ఖలీద్, కవిత రెడ్డి, అంజలి, కావ్య, అఖిల, ప్రవీణ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-11-2024


# రాజ్యాంగ విలువలు కాపాడాలనే ఆలోచనతోనే పనుల జాతర

### రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజంలో రాజ్యాంగ విలువలు కాపాడాలనే ఆలోచనతోనే పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. బాల్కొండలో కోళ్ల ఫారం, కిసాన్ నగర్ లో గేదెల షెడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర పరిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాజ్యాంగ విలువలను కాపాడి అందరూ సమానంగా ఫలాలు అందుకోవాలనే ఉదేశ్యంతో నిర్వహించే విజయోత్సవాలలో భాగంగా మాన ఊరూలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా బాల్కొండ గ్రామంలో కోళ్ల ఫారంకు, కిసాన్ నగర్ లో గేదెల షెడ్డుకి భూమి పూజ చేసినట్లు తెలిపారు. రాజ్యాంగ విలువలు అందరూ కాపాడాలనే ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, రాజ్యాంగ హక్కుల ద్వారానే ఈరోజు అందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని, అధికార పదవులు అనుభవిస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేసిస్తున్న సందర్భంగా విజయోత్స,లు నిర్వహించడం జరుగుతుందని, ఇచ్చిన హామీలను మరి ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ అందించడం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వరకు పెంచడం వంటి హామీలను నెరవేర్చిందని, రైతు సోదరులకు ముఖ్యంగా రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, రుణమాఫీ కానీ రైతులకు ఫ్యామిలీ గ్రూపింగ్ ద్వారా రెండు లక్షల పైచిలుకు ఉన్నవారికి మాఫీ చేసే విధంగా ప్రాణాలిక సిద్ధం చేయడం జరిగిందని, అదేవిధంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గుట్టలకు రోడ్లకు వెంచర్లుగా చేసిన భూములకు రైతుబంధు ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగు చేసే భూములకే రైతు బంధు ఇవ్వాలని ఆలోచనతో సాగు భూమిని క్రమబధికరించి రైతుబంధు వేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్న సందర్భంగా రైతు బంధు కొంచెం ఆలస్యం అవుతుందని, ప్రతి ఒక్కరికి రైతుబంధు త్వరలోనే వస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా బీజేపీ టీఆర్ఎస్ నాయకులు రైతు సోదరులను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బోనస్ వేయడం లేదని రైతులకు చెప్తున్నారని, ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నారకం వడ్లకు బోనస్ వేసే ప్రక్రియను ప్రారంభించిందని, నిజామాబాద్ జిల్లాలో కూడా దాదాపు పదివేల మంది రైతులకు బోనస్ ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీఎస్పీఎస్సీని ఆట బొమ్మగా చేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విద్యార్థికి కూడా అన్యాయం జరగకూడదని టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తునే యూపీఎస్సీ తరహాలో బలంగా రూపొందిస్తూ వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 52,000 ఉద్యోగాలను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం మానేసి ప్రజలకు చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావాలని ఇంకా ఏవైనా సలహాలు ఉంటే ముందుకు వచ్చి ప్రభుత్వానికి తెలియజేయాలని మానాల మోహన్ రెడ్డి ప్రతిపక్షాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఏపీవో చంద్రిక, ఈవో రజనీకాంత్ రెడ్డి, ముప్కాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, వేంపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్క రాజేశ్వర్, డైరెక్టర్లు ఇమ్రాన్, నరసన్న, ఆకుల సౌజన్య, కొత్తపల్లి రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్, జిల్లా మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీ, నగర అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ తౌడ్ గంగాధర్, విద్యాసాగర్, రియాజ్, కుమ్మరి గంగాధర్, నవీన్, సంతోష్ గౌడ్, అరవింద్, బిట్టు, తేజ, రాజేష్, కృష్ణా, మల్లేష్, సగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం..



### సమస్యలపై వినియోగ దారుల ఫోరాన్ని ఆశ్రయించవచ్చు.

### ఫోరం అధ్యక్షులు ఎరుకల నారాయణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ పట్టణంలో మంగళ వారం విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదిక ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు ఎరుకల నారాయణ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ సేవా లోపాలపై వేదిక సత్వర పరిష్కారం చూపుతుందన్నారు. విద్యుత్ సరఫరా లోపాలు, విద్యుత్ మీటర్లు, బిల్లులలో అభ్యంతరాల పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో మెంబర్ టెక్నికల్ సలాంధ్ర రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ లకావత్ కిషన్,డిఈ ముక్త్యార్,ఏఈ మారుతి,లైన్ మ్యాన్లు,జే ఎల్ఎమ్ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకు మెరుగైన విద్య బోధనను అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

విద్యా ప్రమాణాలు పెంచడంలో భాగంగా విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. మంగళవారం నగరంలోని శంకర్ భవన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్య బోధన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్ను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు తీసుకువచ్చేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం డీఈవో ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు ఉపాధ్యాయులు వెనిగళ్ళ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాసుదేవరావు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరికి ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎన్ ఎస్ యు ఐ జాతీయ వరుణ్ చౌదరికి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వెంకటస్వామి, ఎన్ఎస్ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబాటు వేణు రాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్, వాళ్లు కలిసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో జరగనున్న ఎన్ ఎస్ యు ఐ సంవిధాన్ దివాస్ సభకు జాతీయ అధ్యక్షుడు అయిన ఎన్ఎస్యుఐ వరుణ్ చౌదరికి రాష్ట్ర అధ్యక్షుడు అయిన ఎడవల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్ బట్టు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరిని వెంకటస్వామితో కలిసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు పోల్కం శివ, అరవింద్, బాసర్ మండల ప్రెసిడెంట్, గంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఎడపల్లి తహసీల్దార్ పై రైతుల పిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామ శివారులో పంటపొలాలకు వెళ్లే దారిని గ్రావెల్ తో పునరుద్దరణ చేపట్టిన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి అధికారులపై రైతులు పిర్యాదులు చేశారు. ఎడపల్లి ఎమ్మార్వో దన్వాల్ కార్యాలయంలో సమయానికి అందుబాటులో ఉండడంలేదని,ఎన్ఎస్ ఎఫ్ భూముల రిజస్ట్రేషన్ నిలిపివేసినా,తహసీల్దార్ మాత్రం ఆదేశాలు బేఖాతారు చేస్తూ రిజస్ట్రేషన్ చేస్తున్నారంటూ స్థానిక రైతులు ఆరోపిస్తూ పిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తహసీల్దార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ ఎక్కడా అంటూ అడగగా అందుబాటులో లేదని రైతులు తెలిపారు.ఎడపల్లి తహసీల్దార్ దన్వాల్ తనను కలవాలని ఆదేశించారు.

## బాపూనగర్‌లో మొరం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామ శివారులో రైతుల పంట పొలాల్లోకి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే ఎమ్మెస్సి ఫారం గ్రామంలోని కాలనీల్లో 3లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ మేరకు రెండు గ్రామాల్లో ఈజీఎస్ నిధుల కింద రూ.10లక్షలతో చేపట్టే గ్రావెల్ రోడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని,దీంతో పంటపొలాల్లోకి వెళ్లేందుకు రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులే తప్ప పదేండ్లలో బిఆరెస్ ప్రభుత్వం చేసిందేమిలేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ప్రజలపై అప్పుల భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తమ ప్రభుత్వం నిజాంషుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు సన్నాహాలు చేస్తుందని రైతులు పంటమార్పిడిలో భాగంగా వరికి బదులు చెరుకును పండించాలని అన్నారు. ఎకరానికి 60 టన్నులు దిగుబడినిచ్చే మేలు రకం చెరుకు వంగడాల విత్తనాలు రైతులకు పంపిణీ చేయబడుతాయాని,అలాగే కోత దశలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చెరుకు కొట్టడం నుండి ఫ్యాక్టరీకి తరలించడం వరకు ఫ్యాక్టరీ బాధ్యత అని అన్నారు.ఎక్కువశాతం రైతులు చెరుకు పండించేందుకు మొగ్గు చూపితే త్వరలోనే ఫ్యాక్టరీ పునః ప్రారంభం అవుతుందని అన్నారు. భూసారం పెరగాలంటే పంటమార్పిడి పద్ధతి పాటించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాహెర్ బిన్ హందాన్, అంతిరెడ్డి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, రాంమోహన్, లింగం,రాధాకిషన్ గౌడ్,ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, పిఆర్ డిఈ, ఈజిఎస్ సిబ్బంది,అధికారులు పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులున్నారు.

## వండడానికి ముందే ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కోసం వండిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నారా అని ఉపాధ్యాయులను ఆరా తీశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసినట్లైతే తహశీల్దార్ కు సమాచారం అందించాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉపాధ్యాయులు వంతుల వారీగా ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించాలని ఆదేశించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నీటి వసతి, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కడైనా సౌకర్యాల లేమి ఉన్నట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టేందుకు వీలుగా వెంటనే ప్రతిపాదనలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ధర్పల్లి ఎంపీడీఓ బాలకృష్ణ, తహశీల్దార్ మాలతి తదితరులు ఉన్నారు.

## దేశ ప్రగతికి సోపానం రాజ్యాంగం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశ ప్రగతికి, భారత ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు ఏకైక కారణం భారత రాజ్యాంగం అని సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును రాజ్యాంగంలోని మూడవ అధికరణ సాధ్యం చేసిందని ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రధాన కారణమని ఆమె తెలిపారు. విద్యార్థులు రాజ్యాంగ పీఠికను రాజ్యాంగంలోని ప్రధాన అంశాలను అధ్యయనం చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించారు. విద్యార్థులచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, రాధాకృష్ణ, డి. గోపాల్, మహ్మద్ జావిద్, గంగాధర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, లలిత, అనిత, స్వరూప, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎడపల్లి మండలంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రాజ్యాంగం ఆమోదం పొంది 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఎడపల్లి మండలంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు పటిష్ఠ భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యంగమే బలమని పలువురు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూ జాతీయ ఐక్యత,సమగ్రతకు పెద్దపీట వేస్తోందన్నారు. దేశ అభివృద్ధిలో రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని,రాజ్యాంగం అంటే కేవలం ప్రదర్శించే పుస్తకం కాదని,అందులోని విషయాలను పూర్తి భక్తితో పాటించడం అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-11-2024


# బీఆర్ఎస్ సైన్యం ఉన్నంతవరకు ఎవరు ఏమి చేయలేరు

**బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది..**
**అని అనుకోవడం పొరపాటే**
**కేసీఆర్ చేసిన పనులను చెప్పుకోవాల్సిన**
**అవసరం ఎంతైనా ఉంది**
**దీక్ష దివస్ ఒక్కో జిల్లాలో ఒక్కో మాదిరిగా ఉండదు**
**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించిన**
**విధంగానే కార్యక్రమాలు ఉంటాయి**
**29న దీక్ష దివాస్ కోసం పెద్ద ఎత్తున కార్యకర్తలు**
**తరలి రావాలి**
**నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





భారత రాష్ట్ర సమితి పార్టీ సైన్యం ఉన్నంతవరకు ఎటువంటి శక్తి ఏమి చేయలేదని, సాధ్యం కూడా కాదని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నిజామా బాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివాస్ సన్నహాక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఈనెల 29న నిర్వహించ ుకునే దీక్ష దివాస్ ను ముందుగానే నిర్వహించుకోవడంలో దానికి ఒక ప్రత్యేక ఉందన్నారు. ఉద్యమంలో ధర్నాలు, రాస్తారోకోలు, వంటావార్పు కార్యక్రమాలు ఎన్నో చేశాము కానీ కెసిఆర్ చేసిన పనులను చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వరంగల్, కరీంనగర్ లో ఒక మాదిరిగా, నిజామాబాదులో ఒక మాదిరిగా దీక్ష దివాస్ కార్యక్రమం ఉండదని తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించిన విధంగానే కార్యక్రమాలు నిర్వహించుకుంటామని తెలిపారు. కొంతమంది బిఆర్ఎస్ పని అయిపోయిందని అనుకున్నారు కానీ ఒక చిన్న కార్యక్రమం తలపెడితే ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడం సంతోషకరమన్నారు. ఈనెల 29న దీక్ష దివాస్ కు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ కార్యకర్తలు ముందుకు పోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు హాజరై దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దీక్ష దివాస్ నిజామాబాద్ ఇంచార్జ్ ఫారుక్ హుస్సేన్,, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ రెడ్కో చైర్మన్ ఎస్. కె. అలీమ్, మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రామ్ కిషన్, ఉద్యమకారులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, రవిచంద్ర, గంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్, ఇమ్రాన్, సుమన రెడ్డి, విశాలిని రెడ్డి పాల్గొన్నారు.

## దాడులకు పాల్పడుతున్న వీధి కుక్కలు..





**గాయపడుతున్న జనాలు...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శునకాలు రెచ్చిపోతున్నాయి. పక్షం రోజుల్లోనే ఆరుగురిపై దాడికి పాల్పడి విచక్షణ రహితంగా గాయపర్చాయి. తాజాగా మంగళవారం ఏఆర్పి క్యాంపు గ్రామానికి చెందిన అబ్దుల్ సోఫి అనే యువకునిపై శునకం దాడి చేసి నోటి కింద పెదవిని కొరికివేసింది. అక్షయ అనే ఓ పదేండ్ల బాలికపై, అలాగే బంధువులఇంటికి వచ్చిన శ్రీను అనే 15బాలుడిపై, అవుపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. అంతేకాకుండా దుబ్బా తండా గ్రామంలో సైతం వీధి కుక్కలు దాడులకు పాల్పడి పలువురిని గాయపర్చాయి. ఈదాడుల్లో రెండు సంవత్సరాల వయస్సు గల టోనీ అనే పసి బాలున్ని, ఓ ఆవు, గొర్రెపై దాడిచేసి గాయపర్చాయి. కుక్కల దాడులు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని కుక్కల బెడద నుంచి జనాలను కాపాడాలని ఆయాగ్రామాల గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

**ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



ఇంటర్ పరీక్ష ఫీజు గడువును డిసెంబర్ 3వ తేదీ వరకు ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం పొడిగించిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ని గురుకుల జూనియర్ కళాశాలలలో ప్రిన్సిపాల్ లు విద్యార్థులు అందరితో ఎలాంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్ 3 వరకు ఫీజు చెల్లింపజేయాలని తెలియజేశారు. 100 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 4వ తేదీ నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు చెల్లించవచ్చని, 500 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 11వ తేదీ నుంచి డిసెంబర్ 17వ తేదీ వరకు చెల్లించవచ్చని, వెయ్యి రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు.


## నేడు ఏఆర్పీలో గణిత ఉపాధ్యాయులకు శిక్షణ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాల జిల్లాలోనే ఆదర్శంగా ఉందని,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు దీనిపై శిక్షణ ఇవ్వనున్నారని డీఈఓ అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈమేరకు బుధవారం ఏఆర్పీ క్యాంపు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని గణిత ప్రయోగశాలలో జిల్లాలోని గణిత ఉపాధ్యాయుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈశిక్షణ కార్యక్రమంలో గణిత ప్రయోగశాల ఏర్పాటు చేయడం దాని నిర్వహణ, వినియోగం, ఉపయోగాలు అలాగే గణితంలో సమస్యల పరిష్కార బోధన ఎలా చేయాలి అనే అంశంపై రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ లచే ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును ఈశిక్షణ కార్యక్రమానికి ప్రతి కాంప్లెక్స్ నుండి ఎంపిక చేయబడిన ముగ్గురు గణిత ఉపాధ్యాయులు హాజరై, శిక్షణను సద్వినియోగం చేసుకొని తిరిగి వారి వారి కాంప్లెక్స్ లలో మిగితా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు.

## జలంలో వ్యక్తి ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జలం గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో 52సంవత్సరాల వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మీనా సాయిలు (52) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల కారణంతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్నిబోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. భార్య మీనా జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైవంశీకృష్ణా రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితను కలసిన బిఆరెస్ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ నియోజకవర్గంకు చెందిన పలువురు బిఆరెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్లోని ఎమ్మెల్సీ కవిత స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బీసీ కులగణనపై డెడికేషన్ కమిషన్ ను ఎమ్మెల్సీ కవిత కలవడంపై బిఆరెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీఆరెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో తెలంగాణా ఉద్యమకారులు,బిఆరెస్ నాయకులు శేఖర్ రాజు, తెలంగాణా శంకర్, తారా చంద్, సాయిలు, తిరుపతి, రాము,తదితరులు ఉన్నారు.

# కార్మిక, రైతు, ప్రజల జీవనోపాధిని రక్షించి ప్రైవేటీకరణ ఆపాలి

**కార్మిక రైతు ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**
**కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను**
**వ్యతిరేకిస్తూ భారీ నిరసన ర్యాలీ**
**జిల్లా కేంద్రంలో నిరసన సభ, ధర్నా చౌక్ వరకు**
**కార్మిక, కర్షక ర్యాలీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగాకార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఇందులో భాగంగా సిఐటియు, ఏఐపీకేఎంఎస్, ఏఐటీయూసీ, ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు నాయకులు నూర్జహాన్, పి. రామకృష్ణ, వై. ఓమయ్య, వేల్పూర్ భూమయ్య, వరదయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదన్నారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలపడుతుందని, మన జాతీయ వనరులు, సంపదను లూటీ చేస్తున్నదని ధ్వజమెత్తారు. నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి 100 రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, అందుకే తమకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని మోడీ ప్రభుత్వం చాటుకుంటుందన్నారు. లేబర్ కోడ్లను నోటిఫై చేయడం, భారతీయ న్యాయ సంహిత-2023 (బిఎన్ఎస్)ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా కార్పొరేట్, పెట్టుబడిదారుల, బడావ్యాపారస్తులు ఆర్థిక వెసులుబాట్లకు కల్పించే చర్యలను వేగవంతం చేసిందన్నారు. పరిపాలనలోకి వచ్చిన 20 రోజుల్లోనే మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా 8 మంది మైనారిటీ మతస్తుల మీద మూకదాడులకు దిగడం ద్వారా ఆర్ఎస్ఎస్, దాని హిందుత్వ మత శక్తులు తమ మత విద్వేష ఎజెండాను అమానుషంగా కొనసాగిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో 10 జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం) మరియు వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయని తెలిపారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2024 నవంబర్ 15 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాల పంపిణీ, సభలు, సమావేశాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విస్తృత ప్రచారం చేసి నవంబర్ 26న అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు చెయ్యాలని పిలుపునిచ్చాయి. రాష్ట్రంలోని కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు, యావత్ శ్రమజీవులు వేలాదిగా పాల్గొనాలని కోరుతున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని ఆరోపించారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగనమ్ముతోందన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరిచిందని వారు మండిపడ్డారు. పార్లమెంట్ లో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్నప్పటికీ రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమరశీల సుదీర్ఘ ఉద్యమాలతో చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని తెలిపారు. అయినా 2016లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదని, రైతుల డిమాండ్ ప్రకారం (సి2 ం 50) పంటల పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఆహార ఉత్పత్తుల సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని, ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నదని, పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తున్నదన్నారు. హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ సాయిబాబాను 10 సంవత్సరాలు జైలులో నిర్బంధించి ఆయన మరణానికి మోడీ సర్కార్ నిర్బంధ చర్యలే కారణమయ్యాయని యావత్ దేశమే కోడైకూసిందని గుర్తు చేశారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. సామాన్యులకు ఆర్థిక భారాలు, పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు, బడా వ్యాపారస్తులకు లాభాలు కట్టబెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ను ప్రవేశపెట్టిందన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, అసంఘటిత కార్మికులకు, పారిశ్రామిక రంగానికి కేంద్ర బడ్జెట్లో ప్రాధాన్యతనివ్వలేదని అసహనం వ్యక్తం చేశారు . అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్దపీట వేసిందని, 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా చర్యలు ప్రకటించలేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా సింగరేణి 61 బ్లాకులను ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి శ్రావణపల్లి బ్లాకును (మంచిర్యాల) వేలం వేయడానికి సిద్ధపడింది, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి లాభం చేకూర్చే ఏ ఒక్క చర్యా తీసుకోకుండా మోడీ ప్రభుత్వం మరోసారి తెలంగాణ ప్రజలకు మోసం చేసిందని ఆరోపించారు. స్కీమ్ వర్కర్ను కార్మికులుగా గుర్తించ లేదని, ఉద్యోగ భద్రత కల్పించ లేదని, అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం గాలికొదిలేసిందని, గ్రామీణ ఉపాధి హామీలో విపరీతంగా కోతలు విధించిందని, వలస కార్మికులను రోడ్లపాలుచేసిందని, అనేక త్యాగాలు, రక్త తర్పణతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మారుస్తూ పార్లమెంట్లో ఎలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇదంతా కార్మికవర్గానికి గుదిబండలుగా మారుతున్నాయన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని పలు వైఫల్యమైనను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షవర్గంగా ఎస్కేయం, కార్మిక సంఘాల నాయకులు వెంకటేష్, ఏ. రాజేశ్వర్, సూర్య శివాజీ, ఏం. నరేందర్, బి. గంగారెడ్డి వ్యవహరించారు. నిరసన కార్యక్రమానికి కమ్యూనిస్టు వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులు రమేష్ బాబు, కంజర భూమన్న, వి. కృష్ణ, ఆకుల పాపయ్య సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ రావు, ఎస్కేయం, కార్మిక సంఘాల నాయకులు బి. దేవరామ్, ఏం. ముత్యన్న, ఎన్. దాసు, శివకుమార్, కే. గంగాధర్, బి. మల్లేష్, రాజేశ్వర్, జి. కిషన్, కటారి రాములు, స్వర్ణ, సుకన్య, పసియోద్దీన్, లిఫ్ట్ ఇరిగేషన్ బుచ్చన్న, భూమేష్, అజయ్, నాయకులు సాయ గౌడ్, పి. రాజేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ ఇరిగేషన్ భూముల కబ్జా

**రూ.10 కోట్లతో వెంచర్లు బ్రిడ్జి నిర్మాణం**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఎండోమెంట్,ఇరిగేషన్ భూములు కబ్జా చేసి ప్రభుత్వం విడుదల చేసిన పది కోట్ల రూపాయలతో వెంచర్లు బ్రిడ్జిలు, నిర్మించుకుంటున్నారని, రెండవ కార్పొరేటర్ రాయసింగ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మాక్లూర్ మండల పరిధి, మాణిక్ బండార్ శివారులో, ఎండోమెంట్, ఇరిగేషన్, భూములను అక్రమదారులు కబ్జా చేసుకుంటున్నారని, ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ద్వారా విడుదలైన 10 కోట్ల రూపాయలు, ప్రైవేట్ వ్యక్తులు వెంచర్లలో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారని,కలెక్టర్ కు విన్నవించుకున్నారు, కార్యక్రమంలో కార్పొరేటర్ రాయిసింగ్ తో పాటు గ్రామస్తులు ఉన్నారు

## రేపు సీనియర్ ఉమెన్ కబడ్డీ జట్టు ఎంపికలు

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గంగాధర్ రెడ్డి**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న జిల్లా స్థాయి సీనియర్ ఉమెన్ కబడ్డీ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికలు ముప్కాల్ లోని భూదేవి ఇండోర్ స్టేడియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారుల వ్యక్తిగత శరీర బరువు 75 కేజీల లోపు ఉండాలన్నారు. అదేవిధంగా ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి డిసెంబర్ 7 నుంచి 10 వరకు హైదరాబాదులో జరిగే 71వ సీనియర్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామన్నారు. అదేవిధంగా ఈ ఎంపికలు ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సౌజన్యంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య పర్యవేక్షణలో జరుగుతాయన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-11-2024


## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



### సింహ గర్జనకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

### చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం హైదరాబాద్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1 ఒకటవ తేదీన జరగబోయే మాలల సింహగర్జన కు సంబంధించిన వాల్ పోస్టర్ హైదరాబాదులో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తన నివాసంలో మునుగోడు నియోజకవర్గ మాల మహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి సింహ గర్జన విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య, కొంగరి నర్సింహ,కోరే యాదగిరి,చలిచీమల యాదగిరి,మహేశ్వరం గాలయ్య, బొల్లు సైదులు,శేఖర్,ఏంజాల యాదయ్య,అజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## 30న అట్టహాసంగా 'రైతు పండుగ'

### వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి వెల్లడి

### పాల్గొన్న మంత్రులు - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

### ధాన్యం కొనుగోళ్లు, బిల్లుల చెల్లింపులపై కలెక్టర్లకు దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరిపి రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించిన సందర్భంగా రాష్ట్రంలో అన్నదాతలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హర్షం వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో రైతులతో కలిసి సంతోషకర వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సంబురాలు జరుపుకునేలా ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో 'రైతు పండుగ'ను అట్టహాసంగా నిర్వహించ నున్నామని వెల్లడించారు. మంగళవారం సాయంత్రం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ తదితరులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారితో కలిసి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో ధాన్యం సేకరణ, రైతులకు బిల్లుల చెల్లింపులు తదితర అంశాలపై సమీక్ష జరిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఆయా జిల్లాల వారీగా సేకరించిన ధాన్యం, రైతులకు జరిపిన చెల్లింపుల గురించి ప్రస్తావిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. గతేడాది ఖరీఫ్ లో రాష్ట్ర వ్యాప్తంగా 5634 కొనుగోలు కేంద్రాల ద్వారా 21 .94 లక్షల



మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఈసారి 8012 కేంద్రాలను నెలకొల్పి ఇప్పటికే 24 .49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేశామని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి గతేడాది రైతులకు 2414 కోట్ల రూపాయల చెల్లింపులు జరుగగా, ఈసారి ఇప్పటికే 3693 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామన్నారు. సన్నాలకు బోనస్ అందిస్తుండడం పట్ల రైతుల్లో తీవ్ర హర్షాతి రేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ నెల 30న విస్తృత స్థాయిలో నిర్వహించనున్న రైతు పండుగ కార్యక్రమానికి ముందే సాధ్యమైనంత వరకు ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు రైతుల ఖాతాలలో బోనస్ సహా బిల్లుల చెల్లింపులు అన్నీ పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్లకు సూచించారు. సన్నలకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నందున ఏ దశలోనూ దొడ్డు ధాన్యం, సన్న ధాన్యంతో కలిసిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు మోసాల బారినపడి నష్టపోకుండా గట్టి పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా రైస్ మిల్లర్లు దుర్వినియోగానికి పాల్పడితే, అలాంటివారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిఫాల్ట్ మిల్లర్లపై కూడా చట్టప్రకారం చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలలతో పాటు రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి కూడా వచ్చే జనవరి నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం సంకల్పించినందున సన్న ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. సన్న బియ్యం పంపిణీ కోసం సుమారు 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం అవసరం అవుతుందని, ఈ మేరకు పూర్తి స్థాయిలో సేకరణకు కృషి చేయాలని, పంపిణీ కోసం సన్నబియ్యం కొనుగోలు చేసే పరిస్థితి ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. 30న మహబూబ్ నగర్ లో నిర్వహించనున్న రైతు పండుగ కార్యక్రమం గురించి అన్ని జిల్లాలలో రైతులు, ప్రజలందరికి తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు వేదుకలలో రైతు పండుగ కార్యక్రమం ప్రసారం ఉంటుంద న్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్ ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని నివేదించగా, వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగూబాయి, మెప్మా పీడీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు

### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రజలందరి కర్తవ్యం కావాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. మంగళవారం బోనకల్ లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పల్లా కొండలరావు పూలదండ వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో పల్లా కొండలరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉ ందన్నారు. దీని వెనుక అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పౌరులందరికీ సాంఘిక,రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 75ఏండ్లయినా భారత రాజ్యాంగం తన విశిష్టత కోల్పోలేదని, చాలా దేశాల్లో ఆయా రాజ్యాంగాలు విఫలమయిన విషయాన్ని గుర్తు చేశారు. రాజ్యాంగ విలువలను ధ్వంసం చేయడానికి పలు రకాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు, పౌర సంఘాలు, రాజకీయ పార్టీలు సమిష్టిగా ఎదిరించాలన్నారు. 75 ఏండ్లవుతున్నా నేటికీ ప్రజలతో పాటు పాలకుల్లో కూడా రాజ్యాంగం పట్ల సంపూర్ణ, సరైన అవగాహన లేకపోవడం బాధాకరం అన్నారు. రాజ్యాంగ పీఠికలో లౌకిక, సామ్యవాద పదాలు



తొలగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం ముదావహం అన్నారు. కులతత్వం, మతోన్మాదం, ఆర్థిక అరాచకం, ప్రాంతీయ వాదనలు రాజ్యాంగ విలువలను సవాల్ చేస్తున్నాయన్నారు. రాజ్యాంగం పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రజలను ఓటర్లుగా చూసే విష సంస్కృతి పెరగడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, మర్రి తిరుపతిరావు, జొన్నలగడ్డ సునీత, నల్లమోతు వాణి, గుగులోతు నరేష్ వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి చేసిన పివిఆర్

### పలు బాధిత కుటుంబాల పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి, పలు కుటుంబాలను పరామర్శించారు. మాక్లూరు మండలం మాందాపూర్ గ్రామం నూతన పంచాయతీ భవనానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి కొబ్బరికాయలు కొట్టి, భూమిపూజచేశారు. అనంతరం మాక్లూర్ మండలంలోని పలు గ్రామాల బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఏలియనాయక్ తండాకు చెందిన ప్రముఖ వైద్యులు, డాక్టర్ భీమ్ సింగ్ నాయక్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో, వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. కింది తండా కు చెందిన బారొవత్ పరశురాం ఇటీవల అనాగ్యంతో మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను, మాధపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్, ఇటీవల దుబాయ్ లో గుండెపోటుతో మరణించారు.వారి కుటుంబ సభ్యులను, అలాగే బొమ్మన నితిన్ వాళ్ల తల్లి ఇటీవల మరణించడంతో వారికుటుంబసభ్యులను, కొత్తపల్లి గ్రామానికి చెందిన పూజారి వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో,వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులనుపరామర్శించారు.గుంజలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల మహమ్మద్ ఇటీవల పాష, గుండెపోటుతో మరణించడముతో వారి కుటుంబ సభ్యులను,ఆర్ ఎంపీవైద్యులవారి తల్లి ఇటీవల మరణించడముతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో పివిఆర్ తో పాటు. మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్,మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరొళ్ల అశోక్, సీనియర్ నాయకులు అనుగు గంగాధర్ గౌడ్,డేగ పోశెట్టి, కాల్లగడ్డ వినోద్, దయాకర్ రావు, లచ్చరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ వసతి గృహంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని గల బిసి బాలికల సంక్షేమ వసతి గృహంలో రవాణా శాఖ, రక్షణ శాఖ సంయుక్త సమన్వయంతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఉమమహేశ్వర్, బిసి సంక్షేమ శాఖ అధికారి స్రవంతి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, బోధన్ పట్టణ ఎస్ఐ మహేష్, అసిస్టెంట్ బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ నరసయ్య, ఐడార్ జిల్లా మేనేజర్ వర్షా హాజరై వసతి గృహ బాలికలకు రోడ్డు భద్రత పై పలు సూచనలు సలహాలు మౌఖికంగా వీడియోల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారిణి వాణి, శోభ, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలోని ధర్పల్లి మండలం రామడుగు ప్రాజెక్టు గ్రామంలో ఐడీసీఎంఎస్, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను గమనించి ధాన్యం సేకరణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తరలించిన ధాన్యం నాణ్యతను, తేమ శాతాన్ని మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు. కేంద్రం వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. క్రమ పద్ధతిలో ధాన్యం కాంటా పెడుతున్నారని, వెంటదివెంట ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, బోనస్ డబ్బులు కూడా ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. కాగా, సరిపడా గన్నీ బ్యాగులను సిద్ధంగా ఉంచుకోవాలని, హమాలీల కొరత, లారీల కొరత తలెత్తకుండా చూసుకోవాలని కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపుల కోసం ధాన్యం సేకరణ పూర్తయిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ధర్పల్లి ఎంపీడీఓ బాలకృష్ణ, తహశీల్దార్ మాలతి తదితరులు ఉన్నారు.


## భారత రాజ్యాంగ గౌరవ దివస్ సందర్భంగా చింతకాని బీజేపీ మండల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో సహచర పార్టీ నాయకులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించి,డాక్టర్ అం బేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, శ్రద్ధాంజలి ఘటించి, రాజ్యాంగ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి,మన రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించి రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించి,రాజ్యాంగంలోని పీఠికను చదివి హాజరైనవారితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## నాగులవంచ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వన భోజన కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వ హించడంతోపాటు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఖమ్మం కార్పొరేటర్ కమ్మర్తపు మురళిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ ,వేముల రాజకుమార్, జి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసినారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆహారం పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన రాదండి లావణ్య, రవికుమార్ ల వివాహ వార్షికోత్సవ మహొత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్య ంలో మంగళవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలోని నిరు పేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, పెళ్లి రోజు, పుట్టినరోజు వేడుకలు సందర్భంగా సొసైటీని సంప్రదించినట్లయితే తమవంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతోమంది ఆకలితో అలమటించిపోతున్నారని, వారందరికీ అందరం కలిసి ఆహారం పెట్టి, దేశంలోనే ఆకలి చావు లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాదండి లావణ్య, రవికుమార్ లకు ముందుగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండి జావిద్ పాషా, చరణ్, చిలువేరి రాజు, అజయ్ లు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలో మండల సిపిఎం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాధర్నాలో మండల సిపిఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




ఖమ్మంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ ఐ నిర్మాతల్లో ముఖ్యులు మాటూరి రామచంద్రరావు, ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేసిన సీతారాం ఏచూరీ లకు విద్యార్థి అమరవీరుల కు రౌతు అప్పారావు పుష్పాంజలి ఘటించి జోహార్లర్పించి నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ద్వారా అధ్యయనం ,పోరాటం నేర్చుకున్నానని అధ్యయనం ,పోరాటం ఎస్ఎఫ్ఐ నినాదాలని కాలేజీలో నే కాక, సమాజాన్ని కూడా అధ్యయనం చేసినప్పుడే సమస్యలు తెలుస్తాయని, పోరాటం ద్వార మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

# శిలాఫలకాలను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**ప్రశాంతమైన గ్రామంలో అలజడి సృష్టిస్తే చూస్తూ ఊరుకోం**

**జరిగిన సంఘటనను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వివరిస్తాం**

**పత్రికా సమావేశంలో మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా నాటి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గ్రామ అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేటాయించిన 17లక్షల రూపాయల నిధుల ద్వారా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కొంతమంది దుండగులు ఉద్దేశపూర్వకంగానే ధ్వంసం చేశారని గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేసిన నిధుల ద్వారా గోవిందాపురం(ఏ)గ్రామంలో బిటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని,ఆ క్రమంలో గతంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు మరి కొంతమంది గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటిని జాగ్రత్తగా తీసి భద్రపరిచమని అన్నారు.సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తవడంతో మరల యధా స్థానంలో శిలాఫలకాలను పునర్ పునర్నిర్మిస్తుండగా అదే గ్రామానికి చెందిన భాగం రమేష్ అడ్డుకొని ఇది నా సొంత స్థలం అంటూ ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినవి పెట్టడానికి వీల్లేదు అంటూ తమని పెట్టనివ్వకుండా మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు పై దాడికి పాల్పడ్డట్లు పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ క్రమంలోనే ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని ఇద్దరూ బాహాబాహీకి దిగి ఒకరినొకరు నెట్టుకోవడంతో పక్కనే గల డ్రైన్లలో పడిపోవడంతో ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయని వారు అన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కక్షపూరితంగా ధ్వంసం చేసి తనపై దాడికి పాల్పడ్డ భాగం రమేష్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జరిగిన సంఘటనను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు వారు తెలిపారు. అలాగే మండల కాంగ్రెస్ నాయకులు స్పందించి ప్రశాంతంగా ఉంటున్న గ్రామంలో ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ వార్డ్ మెంబర్ వడ్డెబోయిన చుక్కయ్య,బొబ్బిళ్ళ ముక్కంటి ఉన్నారు.

## ప్రతి పౌరుడిలో రాజ్యాంగ స్ఫూర్తిని కలిగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



దేశంలోని ప్రతి పౌరుడిలో భారత రాజ్యాంగ స్ఫూర్తిని కలిగించాలని, ఆవిధంగా అన్ని సంఘాలు యువకులను, విద్యార్థులను ప్రోత్సహించాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కార్ రాంబాబు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం వల్ల స్వేచ్ఛ ఫలాలను ప్రస్తుతం మనం అందరం అనుభవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగం అన్ని కులాల వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నదని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేమని రాజ్యాంగం పునరుద్ధరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, నేతకాని స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్, జిల్లా అధికార ప్రతినిధులు కొండగొర్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బేడ్డల లక్ష్మీనారాయణ, నాయకులు లక్ష్మణ్, సికిందర్, దుర్గయ్య లు పాల్గొన్నారు.

## కులగణన ముగింపు సభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో నవంబర్ 29న నిర్వహించూ సమగ్ర కుల గణన ముగింపు సభకు జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆ మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత పాలకులు ఎన్నో ఏండ్ల నుంచి కులగణన చేయడాన్ని మరిచారని, ఎన్ని ప్రభుత్వాలు మారినా, కులగణన చేయకుండా తాత్సారం చేశారని ఆరోపించారు. ఇన్నాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహించడం హర్షినియమన్నారు. ఈ సభకు సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. కుల గణనతో బీసీల జనాభా తేటతెల్లమవుతుందని, దీంతో రానున్న కాలంలో ప్రభుత్వ పరిపాలనలో బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ లంతా ఏకమై, పరిపాలన భాగస్వామ్యం పంచుకొని, బిసి ల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతరాజ్యాంగ దినోత్సవంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



ఇండియన్ ప్రజా కాంగ్రెస్ ,మాతృదేవోభవ సంస్థ,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక, అనేక మహిళా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ లీగల్ అడ్వైజర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ నర్రి స్వామి శాలువతో సన్మానించి అంబేద్కర్ ప్రతిమని అందజేయడం జరిగింది. హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అనేక సంస్థలు ఒక న్యాయవాదిగా పనిచేస్తున్న నన్ను సన్మానించడం చాలా సంతోషకరం అంబేద్కర్ సుమారుగా మూడు సంవత్సరాలు కష్టపడి భారత్ రాజ్యాంగాన్ని నిర్మించడం కోసం ప్రపంచంలోని రాజ్యాంగాల అన్నింటిని చదవడం జరిగింది నవంబర్ 26న రాజ్యాంగ ముసాయిదను రాజ్యాంగ పరిషత్ కమిటీ ఆమోదం తెలిపింది ఈ రోజుని భారత జాతీయ న్యాయ దినోత్సవం గా భారతదేశ వ్యాప్తంగా జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ న్యాయ సేవల ద్వారా అనేకమందికి ఉచిత న్యాయ సలహాలు రాజకీయ సామాజిక రంగాల్లో సలాలిస్తున్నటువంటి అంబేద్కర్ వారసత్వాన్ని న్యాయవాద వృత్తి ద్వారా ముందుకు తీసుకుపోతున్న న్యాయవాది నర్రి స్వామి నీ సన్మానించడం మా సంస్థలన్నీ అంటే తరపున సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ కృష్ణమూర్తి పుష్పాంజలి విజయదుర్గ ఫైనాన్స్ రాజు మోసం చంద్రశేఖర్ మజ్జిగ కృష్ణ రాజేశ్వరి నక్కరాజు అనిమల్ల శ్రీరామ్ ప్రతిజ్ఞ చారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలకు బ్లాంకెట్లు, చీరలు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నెన్నెల మండలం మన్నెగూడ గ్రామ పంచాయతీలోని భోగంపల్లి గ్రామంలో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు బ్లాంకెట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ బెల్లంపల్లి అధ్యక్షుడు, ప్రముఖ వస్త్ర వ్యాపారి (మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్) సామ మహేష్ మాట్లాడుతూ, గ్రామంలో రోడ్లు లేకపోవడం బాధాకరమని, ఈ గ్రామ ప్రజలకు సంక్రాంతి సమయంలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామని, అదేవిధంగా గ్రామంలోని పిల్లలకు పాఠ్య, నోట్ పుస్తకాలు, అదేవిధంగా నిరుపేద కుటుంబాలకు అవసరమగు సామాగ్రిని అందిస్తామని హామీ ఇచ్చారు. క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు రేణిగుంట శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలో కరోన సమయంలో గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ, శీతాకాలంలో బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో ఆర్థోపెడిక్ జనరల్ వైద్యులచే మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో వాలంటరీగా అంగన్వాడి కేంద్రంలోని ప్రాథమిక విద్యను నేర్పించడం కోసం ఎవరైనా ముందుకు వచ్చి పని చేస్తే వారికి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ శ్రీనివాస్, ఎన్కె 24 టివి ఛానల్ ప్రతినిధులు శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ మధునయ్య, గ్రామ యువకులు అంజయ్య, సాయిలు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం గొప్పతనాన్ని, విశిష్టత వివరించారు. రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యాయని, హమారా సంవిధాన్, హమారా స్వాభిమానచ అనే ప్రచార ట్యాగ్ లైన్ లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిఎం కార్యాలయం సిబ్బందితో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా కోశాధికారి సుధారాణి, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, జిఎం కార్యాలయ హెచ్ఓడీ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

టైమ్స్ ఆఫ్ వార్త - రాజాపేట రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో, మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో, శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో,శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలో, పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న ,శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని, గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా, రఘునాధపురం భగత్సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో, కార్తీక మాసం, మంగళవారం ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని, భగవత్ భక్తులందరూ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి, రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు, శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు,అత్యంత వైభవముగా హరే రామ నామ మంత్రాన్ని ఘనంగా జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించడం జరిగింది జరిగింది భగవత్ భక్తులందరూ అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో పాల్గొని అద్భుతంగా అంగరంగ వైభవముగా మహా రామ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించి భగవాన్ నామం ప్రచారం గావించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకాటి బాబురావు, సామల భాస్కర్,కటకం సంతోష్ , బింగి శివరాజ్, బిజ్జాల ఈశ్వర్ ,బొద్దుల వెంకటేశం, చేన్న బాల సిద్ధులు,మాదూరి సునంద, చెన్న నర్సింలు,కటకం గణేష్ , ఆడపు శివ , భోగ చంద్రశేఖర్, భోగ శ్రీనివాస్ , గొట్టిపాముల శ్రీనివాస్ ,సామల రమేష్, బల్ల నాగభూషణం,బొడ్డు పాండరి,అవధూత శ్రీను, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, చెట్లపల్లి శ్రీధర్,కటకం శ్రీనివాస్, రేగొండ వెంకటేశం, దుదుక బాలాజీ, బల్ల వివేక్, బెజగం ఆత్మలింగం, ఉప్పల రమేష్, బూరెల శ్రీనివాస్, మద్ది లక్ష్మీనారాయణ,సామల గౌతమ్ కృష్ణ, లోక శ్రీనివాస్, లోక వెంకటేశం, కొండ సురేష్,గుజ్జ రామచంద్రం, భీమనపల్లి రమేష్, వెంగల్ దాస్ నాగేష్ లు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శైలజ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్డిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ రాజ్యంలో గురుకులాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయని, ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్య చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారని, విద్యార్థుల మరణాలు వారి తల్లిదండ్రులకు తీరని కడుపు కోతని మిగులుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 48 మరణాలు, 23 ఆత్మహత్యలు, ఎనిమిది అనుమానాస్పద మరణాలు, 13 అనారోగ్య మృతులు నలుగురు ఫుడ్ పాయింట్స్ చనిపోయారని 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇన్ని జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, విద్యార్థుల పట్ల సవితి తల్లి ప్రేమను చూపిస్తుందని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ కు మంత్రిని నియమించి, శైలజ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి, దీనికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహబూబ్ నగర్ రైతు సదస్సు లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు రెవెన్యూ, స్థానిక సంస్థలు, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీర బ్రహ్మాచారి, ఆర్డీవో కృష్ణవేణి, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఎ వో విజయనిర్మల, డి హెచ్ ఎస్ ఓ మరియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్లు, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-11-2024)MADKAA_times of varha main (13-2).qxd 11/27/2024 6:28 AM Page 7



# ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

**మహాసభల కరపత్రాలను విడుదల చేసిన జిల్లా అదనపు కలెక్టర్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దళిత, గిరిజన జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్ పిలుపునిచ్చారు. మహాసభల కరపత్రాలను మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మహాసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇచ్చే ఇండ్ల స్థలాల విషయంలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో దళిత, గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100శాతం రాయితీ కల్పించాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో 70శాతం రాయితీ కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకంలో దళిత,గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలకు జిల్లాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండ శ్రీనివాస్, తలారి సమ్మయ్య, ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం గొప్పతనాన్ని, విశిష్టత వివరించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఎం సుమతి, రెవెన్యూ అధికారి పీ కృష్ణ ప్రసాద్, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు బి శ్రీనివాస్, ఏ రాణి, హెల్త్ అసిస్టెంట్ ఎంఎస్ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, ఎన్ రాజ్ కుమార్, ఇన్చార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, డాటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, రాజ్యాంగం విశిష్టతను, స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసా చారి ఉపాధ్యాయులు ఇన్నారెడ్డి, భీంపుత్ర శ్రీనివాస్, రవిలు పాల్గొన్నారు.

# మాభూమిని ఆక్రమించుకున్నాడని జిల్లా కలెక్టర్ కు రైతుల పిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించడానికివచ్చిన జిల్లా కలెక్టర్ ను కలిసి మొరపెట్టుకున్న రైతులు తునికి లక్ష్మమ్మ,ఇమ్మడి నాగయ్య, గత 20 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 469 లో ఇమ్మడి సాయిలు కు15 గుంటలు మరియు తునికి రాంమల్లుకు 2 ఎకరాల భూమిని సర్కార్ ఇచ్చిన బంజరాయి పట్టా భూమిని దౌర్జన్యంగా అక్రమంగా మా భూములను పాల్వాయి పరుశరాములు ఆక్రమించుకున్నాడని తెలియపరిచినారు.వెంటనే జిల్లా కలెక్టర్ మద్దిరాల తహసిల్దార్ అమీన్ సింగ్ కు తొందరగా పరిశీలించి వారి భూమిని వారికి చెందే విధంగా చూడండి అని తెలియ పరిచ్చినారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోలుమల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సోలార్ విద్యుత్తును నిలువ ఉంచడమే లక్ష్యం

**సింగరేణి సోలార్ విద్యుత్ సద్వినియోగానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థ**

**పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ ప్లాంట్**

**ప్రయోగాత్మకంగా మందమర్రి సోలార్ ప్లాంట్‌లో ఏర్పాటు**

**సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సోలార్ విద్యుత్ సద్వినియోగం, పొదుపు చర్యల్లో భాగంగా సింగరేణి మరో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది. మందమర్రి సోలార్ ప్లాంట్ లో పగటిపూట ఉత్పత్తి జరిగి, వినియోగం తర్వాత ఇంకా మిగిలిన సోలార్ విద్యుత్ ను వృథాగా పోనీయకుండా బ్యాటరీలో నిలువ చేసే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను పైలెట్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు చేస్తోంది. సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ ఈ వినూత్న పద్ధతికి సంబంధించిన వివరాలను మంగళవారం ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ లో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న ఒక మెగా వాట్ నిలువ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ పద్ధతి వల్ల నెలకు 13 లక్షల రూపాయలు విలువైన(ఏడాదికి 1.6 కోట్ల రూపాయల) సోలార్ విద్యుత్ వృథా కాకుండా సద్వినియోగం కానున్నదని తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం అయితే మరో రెండు మెగా వాట్ల సామర్థ్యం గల సిస్టమ్ లను ఇక్కడ ఏర్పాటు చేయనున్నామని, తద్వారా నెలకు దాదాపు 40 లక్షల రూపాయలు (ఏడాదికి ర4.8 కోట్ల రూపాయలు) విలువైన సోలార్ విద్యుత్ సద్వినియోగం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మందమర్రిలో సింగరేణి తన గనుల విద్యుత్ అవసరాల నిమిత్తం 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను 2021 లో ఏర్పాటు చేసుకుంది. సొంత అవసరాల కోసం ఏర్పాటు చేయడంతో దీనిని ఇన్ హౌస్



క్యాప్టివ్ ప్లాంట్ గా పేర్కొనడం జరుగుతుంది. ఈ ప్లాంట్ లో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలలో ఉన్న మొత్తం 11 భూ గర్భ గనులు, 4 ఓపెన్ కాస్ట్ గనులు, తదితర పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తూ వస్తున్నారు. ఈ ప్లాంట్ లో రోజుకు సగటున ఒక లక్ష 34 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, దీనిలో సుమారు ఒక లక్ష 14 వేల యూనిట్ల విద్యుత్ ను సింగరేణి వినియోగిస్తుంది. కానీ ఇంకా మిగిలి ఉన్న సుమారు 20 వేల యూనిట్ల విద్యుత్ ను మాత్రం వినియోగించలేకపోతుంది. మధ్యాహ్నం వేళ కార్మికులకు భోజన విరామ సమయం ఉండడం, యంత్రాలు సైతం విశ్రాంతిలో ఉండటం వలన ఈ విద్యుత్ ను వాడలేకపోతున్నారు. ఫలితంగా ఈ విద్యుత్ స్థానిక సబ్ స్టేషన్ ద్వారా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ టీజీఎన్పీడీసీఎల్ కు ఉచితంగా అందజేయాల్సి వస్తుంది. ఇన్ హౌస్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్ తో ఈ మిగులు విద్యుత్ రాష్ట్ర విద్యుత్ శాఖ లైన్లలో కలుస్తుంది. కనుక దీనికి డిస్కమ్ ఎటువంటి ఛార్జీలు చెల్లించకుండా, ఉచిత విద్యుత్తుగా పరిగణిస్తూ వాడుకుంటున్నారు. ఈ విధంగా గ్రిడ్కు ఉచితంగా వెళ్లిపోతున్న 20 వేల యూనిట్ల సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేయాలన్న ఉద్దేశంతో సింగరేణి దీనిని నిలువ ఉంచుకొని, తిరిగి అవసరమైనప్పుడు వినియోగించుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం (బిఈఎస్ఎస్) ను ఇక్కడ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ప్రత్యేక చొరవతో ఈ సిస్టం ఏర్పాటులో అనుభవం ఉన్న కంపెనీలను ఆహ్వానించడం జరిగింది. వీటిలో కాన్పూర్ కు చెందిన మెస్సర్స్ మార్స్ ఇండియా యాంటేనాస్ అండ్ ఆర్ ఎఫ్ సిస్టమ్స్ అనే ప్రైవేటు కంపెనీకి పైలెట్ ప్రాజెక్ట్ గా ఒక మెగావాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు పనిని అప్పగించారు. మరి కొద్ది రోజుల్లో ఈ సిస్టం ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఏర్పాటైతే మధ్యాహ్నం పూట వృథా అవుతున్న సోలార్ విద్యుత్ లో ఒక మెగావాట్ సామర్థ్యం గల విద్యుత్ ను బ్యాటరీ ఎనర్జీ సిస్టంలో నిలువ ఉంచి, రాత్రివేళ సింగరేణి అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ విధంగా నెలకు 13 లక్షల రూపాయల విలువైన సోలార్ విద్యుత్ ను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. ఇది విజయవంతం అయితే మరో రెండు మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను ఇక్కడ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక మెగావాట్ (బిఈఎస్ఎస్)కు దాదాపు 2.5 కోట్లు ఖర్చు అవుతుండగా, మూడు మెగావాట్ల ప్లాంట్లకు అయ్యే వ్యయం దాదాపు 7.5 కోట్ల రూపాయలుగా అంచనా. సోలార్ విద్యుత్ సద్వినియోగంతో ఈ ఖర్చు రెండు సంవత్సరాల లోపే తీరినున్నది. సొంత సోలార్ ప్లాంట్ తో నెలకు నాలుగు కోట్ల రూపాయలు ఆదా మందమర్రి ఏరియాలో సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయక ముందు శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో గల 15 గనుల అవసరాలకు నెలకు 13 కోట్ల రూపాయల విలువైన విద్యుత్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ నుండి కొనుగోలు చేస్తుండేది. కాగా 2021 లో 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన తరువాత నుండి నెలకు కేవలం 9 కోట్ల రూపాయల కరెంటు బిల్లులు మాత్రమే చెల్లిస్తుంది. అంటే సోలార్ ప్లాంట్ వల్ల నెలకు నాలుగు కోట్ల రూపాయల ఆదా చేకూరింది. ఇప్పుడు ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం విజయవంతం అయితే మరో 4.8 కోట్ల రూపాయల ఆదా చేకూరనుంది. సోలార్ విద్యుత్ సద్వినియోగానికి, పొదుపుకు సింగరేణి సిఎండి తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయి.

# నూతనకల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

టైమ్స్ ఆఫ్ వాస్తవపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

మంగళవారం సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలంలో ఐకెపి వారు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్ర పనితీరు ఏర్పాట్లు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ ఆలస్యం జరగకుండా వేగంగా చేయాలని ఆదేశించారు. మిల్లింగ్ ఎంట్రీలు కూడా సకాలంలో చేయాలని సూచించారు, రైతులకు డబ్బులు వేగంగా చెల్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లు యజమానులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. కొనుగోలు జరిగిన వెంటనే మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏర్పాట్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి శ్రీనివాస్,ఎంపీడీవో సునీత,ఏవో మురళీధర్, ఏపిఎం రమణఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# దీక్షా దివాస్ ను విజయవంతం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



స్వరాష్ట్ర కలను సాకారానికి పునాది వేసిన నవంబర్ 29 ని తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినంగా నిర్వహించూ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, దీక్ష దివాస్ జిల్లా ఇన్చార్జ్ తులా ఉమా లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరగని సంతకం చేసిన ముద్ర వేసిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009 న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొకసారి యాది చేసుకుంటూ, బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. కెసిఆర్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్ళీ రగిల్చే విధంగా కార్యక్రమాలు చెప్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దీక్షా దివాస్ విజయవంతానికి నిర్వహించావలసిన విధి విధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లాలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నస్రుల్లాబాద్ గిరిజన గురుకుల విద్యార్థులఎంపిక...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సోమవారం జరిగినా అథ్లెటిక్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి యు /10 విభాగంలో ఈశ్వర్ 5వ తరగతి లాంగ్ జంప్ లో వెండి పతకం ,సునీల్ 5వ తరగతి 300 మీటర్స్ పరుగు పందెంలో కాంస్య పతకం, యు/12 విభాగంలో దేవిదాస్ 5వ తరగతి 400 మీటర్ పరుగు పందెంలో బంగారు పతకం, చందర్శన్ 5వ తరగతి 600 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం, అనిల్ 6వ తరగతి కిడ్స్ జావలిన్ త్రో బంగారు పతకం, రాణా ప్రతాప్ 7వ తరగతి షాట్ పుట్ లో బంగారు పతకం, అలాగే లాంగ్ జంప్ వెండి పతకం సాధించి మంచిప్రతిభను కనబరిచి మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రాణా ప్రతాప్, దేవిదాస్ ,అనిల్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ మాధవరావు, వైస్ ప్రిన్సిపల్స్ రాహుల్, పోశెట్టి ఉపాధ్యాయ ,ఉపాధ్యాయేతర సిబ్బంది,వ్యాయామఉపాధ్యాయులుప్రవీణ్,అశ్విన్అభినందించారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగం విలువను తెలుసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని చదివి, దాని విలువను తెలుసుకోవాలని అంబేద్కర్ యువ జన సంఘం నాయకులు కోరారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి రాజ్యాంగం విలువలు తెలుసుకొనే విధంగా పాఠ్యపుస్తకాలను ముద్రించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు ముఖ్య కారకుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలన్నారు. నేటి రోజు ఎంతో పర్వదినమని, దీని మూలంగానే అన్ని కులాలకు, సంబంధ వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. నేటి రోజును గతంలో న్యాయశాఖ దినోత్సవంగా నిర్వహించుకోగా, 2015 నుండి రాజ్యాంగ దినోత్సవంగా వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. రాజ్యాంగంలో ఉన్న అంశాలను 20 శాతం అమలు చేసిన దేశంలో పేదవారు కనిపించరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మొయ్య రాంబాబు, నేరువట్ల శ్రీనివాస్, జమాల్పూరి నర్సోజి, దాసరి రామన్న, బండారి రవి, రాజా, రంజిత్ కుమార్, కోడం శ్రీనివాస్, నాగుల దుర్గయ్య, కే శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలి

**మాదిగ జేఏసీ తెలంగాణ అధ్యక్షులు పిడమర్తి రవి**

టైమ్స్ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో మాదిగ జేఏసి భువనగిరి పార్లమెంటు ఇంఛార్జి చింతకుంట్ల చింతయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి పట్టణంలో అంబెడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు, మాదిగ జేఏసీ అధ్యక్షుడు పిడమర్తి రవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. సందర్భంగా పిడిమర్తి రవి మీడియాతో మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ విధంగానైతే జిల్లాల వారిగా వర్గీకరణ చేస్తా అన్నారో అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాల వారీగా వర్గీకరణ అయితే మాదిగలకి సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. మందకృష్ణ మాదిగ కోరుతున్న 7% శాతం కాకుండా జనాభా దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 12 శాతం రిజర్వేషన్ కి పోరాటం చేయడమే మాదిగ జేఏసీ లక్ష్యం అని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-11-2024


# గావ్ కే బడే భాయ్ దేశాయ్ సాబ్..

## రాజకీయ మేధావి ప్రజల మెప్పు పొందిన ప్రజా నాయకుడు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ గ్రామంలో జన్మించిన విఆర్ దేశాయ్ రుద్రూర్ గ్రామానికి కొండంతో అండ.బాన్సువాడ మరియు బోధన్ రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు సైతం ఆయనకు గౌరవిస్తారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి సన్నిహితులుగా, బోధల్లో షకీల్ అమీర్ కుడి భుజం లో ఆయన ప్రసిద్ధిగాంచారు. పేద ప్రజల పైన ఆయనకున్న ప్రేమ పేదవారిని ఆదుకునే గుణం ఆయనను ఓ మహా నాయకుడిగా సమాజం గుర్తించింది. కుడి చేత్తో సహాయం చేస్తే ఎడమ చేతికి తెలియనట్టు ఆయన వ్యవహారిస్తారని కొందరు స్థానిక ప్రజలు చెబుతా ఉంటారు. రెండు నియోజకవర్గాల్లో రుద్రూర్ పేరును ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన వీఆర్ దేశాయ్ ను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

# బోర్లంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన అంబేద్కర్ సంఘ సభ్యులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నవంబర్ 26 తేదీ 1949 న భారతదేశానికి రాజ్యాంగం అమలైన రోజును భారత సర్వమాణావళికి సమాన హక్కులు కల్పించిన రోజు ఈ దినం బోర్లను గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్లోళ్ల సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, అంబేద్కర్ సంగం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, బోర్లం అంబేద్కర్ సంఘ సభ్యులు జోగోల్ల మోహన్, డాక్టర్ సాయిలు, మన్నే ఐకెపి సాయిలు,మన్నే అనిల్ కుమార్, మన్నే నాగభూషణం, జగ్గా అనిల్ కుమార్, గుజ్జరి గంగారం, ఎర్రోళ్ల సాయిలు, గుజ్జరి గంగారాం, కల్లూరి రాజారాం,నల్లోళ్ల భాస్కర్, గుజ్జరి రంజిత్ కుమార్ ,దొంతుల రాజ్ కుమార్, పోతురాజు సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# దుర్కిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన అంబేద్కర్ సంఘ సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో అల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నవంబర్ 26 తేదీ 1949 న భారతదేశానికి రాజ్యాంగం అమలైన రోజును భారత సర్వమాణావళికి సమాన హక్కులు కల్పించిన రోజు ఈ దినం గ్రామ అంబేద్కర సంఘం అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలోదుర్కి సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్, బాన్స్ వాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింలు, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, దళిత సంగం నాయకులు డాక్టర్ సాయిలు, మన్నే ఐకెపి సాయిలు,మన్నే అనిల్ కుమార్ ,మన్నే నాగభూషణం, జక్క అనిల్ కుమార్, గుజ్జరి గంగారం, ఎర్రోళ్ల సాయిలు,కల్లూరిరాజారాం,పోతురాజు సాయిలు ,నల్లోళ్ల భాస్కర్, గుజ్జరి రంజిత్ కుమార్, దొంతుల రాజ్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# కొత్త బాద్ మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని కొత్తబాది గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో నెహ్రూ యువ కేంద్రం,సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ దినోత్సవానికి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది దాన్లో భాగంగా ,భారత రాజ్యాంగ పరిరక్షణ కొరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించరు, భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి అంటే విద్యార్థి దశలో పాఠశాలలో ఒక సబ్జెక్టు రూపంలో పొందుపరిస్తే బాగుంటుందని తెలిపారు. అనంతరం మాక్ ఎలక్షన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల్ కిషోర్ ,నెహ్రూ యువ కేంద్ర వలేంటీర్ సునీల్ రాథోడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నాస్ ఇన్వెజి లెటర్లకు శిక్షణ తరగతులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నేషనల్ అచీవ్ మెంట్ సర్వే నాస్ లో భాగంగా డిసెంబర్ 4 రోజు న నిర్వహించబోయే నాస్ ఎగ్జామ్ కొరకు నియమించబడిన ఇన్విజిలేటర్ లు అయినటువంటి బిఈడి విద్యార్థులకి ఎగ్జామ్ నిర్వహించడం కొరకు అవసరం అయిన సూచనలు సలహాలు తెలపడం కొరకు జిల్లా విద్యా శాఖ ఆధ్వరం లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిహెచ్ఎస్ బాన్సువాడ పాఠశాల లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడు తూ నాస్ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, సెక్షన్, స్టూడెంట్స్లాపింగ్చే స్తూపకడ్బందీ గా నాస్ నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సిఓఆర్డినేటర్ లు వేణు శర్మ, గంగకిషన్, సాయిరెడ్డి , మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు తో పాటుఇన్విజిలేటర్లు,తదితరులు , పాల్గొన్నారు,.



# సుమారు కోటి రూపాయల విలువ గల గంజాయి దహనం

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 సంవత్సరం నుండి వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 521.544 కిలోలను, ఎన్డిపిఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల సమక్షంలో కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కొరకు శాంపిల్ తీసి, మిగిలిన మొత్తాన్ని కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ, దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు 1,30,38,600 రూపాయలు ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి తెలిపారు. కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ సీపీ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి,కమిటీ సభ్యులైన రామగుండం అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఎసిపి ఎం రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ జి సతీష్ , మల్లేష్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, ఎన్డిపిఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందన్నారు. కొందరు దురుద్దేశ్యంతో అక్రమార్జనలో భాగంగా అక్రమ గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ, మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవన్నారు. ఇకపై మత్తుకు బానిసలై, గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై సైతం చట్టపరమైన కేసులు నమోదు చేసి, పిడి యాక్ట్ ను సైతం అమలు చేసి, జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఎసిపి ఎం రమేష్, జైపూర్ ఎసిపి ఎ వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏఆర్ ఏసిపి సుందర్రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం లు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగాబాన్సువాడనియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల భూమి పూజకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్చైర్మెన్కా సుల బాలరాజు బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం వర్ని మార్కెట్ కమిటీ సీసీ రోడ్డు నుండి ఎడిప్పల్ తాండ వరకు 1 కోటి రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. వర్నిచౌరస్తావద్దరైతులతో కలిసి వరి ధాన్యానికిబోనస్రావడం వలన సీఎంరేవంత్రెడ్డిచిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రుద్రుర్ మండలంఅంబంగ్రామపంచాయతీ లక్ష్మీపూర్ క్యాంపు నుండి అక్బర్ నగర్ వరకు 1 కోటి రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. పోతంగల్ మండలం టాక్లి గ్రామం వద్ద టాక్లీ నుండి సాలంపాడ్వరకు 1 కోటి రూపాయలతో మెటల్రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...మన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు కనీస మద్దతు ధర రూ 2320 తోడుగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరిగింది, దేశంలోనే రూ 500 బోనస్ ఏ రాష్ట్రంలో లేదు మన రాష్ట్రంలోనే ఉంది. కలెక్టర్లు, సబ్కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, సివిల్సప్లైఅధికారులసహకారంతో రాష్ట్రంలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన నియోజకవర్గంమనబాన్సువాడనియోజకవర్గం.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నుండి నవంబర్ 03 నుండి నవంబర్ 23 వరకు నియోజకవర్గంలో 1 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది, ఈ లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యానికి బోనస్ సుమారురూ50కోట్లరూపాయలను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది, కొంత మంది రైతులకు రాకపోవచ్చు,అవికూడా త్వరలో రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది.యాసంగి పంటకు కూడా నిజాంసాగర్ లో నీళ్ళు ఉండడం వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు.కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత పంచాయితీ రాజ్ విభాగంలో ఉన్నటువంటి రోడ్లకు మన నియోజకవర్గానికి రూ15కోట్లునిధులుకేటాయించారు, అందులోనుండే సీసీ రోడ్డు, మెటల్ రోడ్ల పనులకు భూమి పూజ చేసుకున్నాం.ఇంకా మన గ్రామంలో సొంత ఇల్లు లేని నిరుపేదలు ఉండచ్చు,వారి కోసం ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తాము.ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుంది. దళితులకు, రిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 6 లక్షల రూపాయలు మంజూరు అవుతాయి అవి తిరిగి కట్టవలసిన అవసరం లేదు పూర్తిగా 100 శాతం సబ్సిడీ. నాయకులు,అధికారులుసమన్వయంతో పనిచేసి ఇంకా ఎంత మంది సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారు ఉంటే పేర్లు ఇవ్వండి మంజూరు చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహా, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, కోటగిరి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతరావు, తోపాటు వర్ని ,రుద్రూర్, కోటగిరి, మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్విన్ కాలనీలో 18వ పడి మెట్టు అయ్యప్ప మహాపడి పూజ మహొత్సవం.

## కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకట పాపాయి నగర్ లో శ్రీ చింతల అక్షిత్ మణికంఠ గురుస్వామి, రాంబాబు, నాగ తేజ, రామతేజ, నాగరాజు, నర్సింగరావు స్వామి ఆధ్వర్యంలో 18వ పడి మెట్టు అయ్యప్ప మహాపడి పూజ మహా వైభవం గా జరిగింది. స్వాముల శరణుఘోషల మధ్య భజనలు కీర్తనలు పాడుతూ పడి పూజ చేశారు. శ్రీ అయ్యప్ప పడిపూజ మహొత్సవానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి మహా పడిపూజ మహొత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని అన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కేశవ పంతులు, భజన గంగపుత్ర నర్సింగ్ రావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు, దామోదర్ రావు, వడ్డేపల్లి రంగారావు, రామకృష్ణ గౌడ్ , జర్నలిస్టులో పరమేష్, నాగరాజ్ యాదవ్, స్థానికులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, అల్లు భగవాన్, ప్రభాకర్, గోపి చారి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..

# నేడే బాన్సువాడకు బారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడలో దీక్ష దివస్ సన్నాక సమావేశానికి బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు బారాస నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తో పాటు బారాస కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం ఏ ముజుబుద్దిన్లు విచ్చేస్తున్నట్లు బారాసబాన్సువాడనియోజకవర్గం నాయకుడు,బాన్సువాడమున్సిపల్ వైస్ చైర్మన్మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన నూతన స్వగృహం లో నిర్వహించే సమావేశానికి బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాల బారాస నాయకులు, సకాలంలో విచ్చేసి సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

## చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



1949 నవంబర్ 26 నా భారత రాజ్యాంగసభ, భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది ఇది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన నరేంద్ర మోడీ ప్రభుత్వం 2015 నవంబర్ 19 నా ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించింది భారత రాజ్యాంగం దేశంలోని ప్రతిపౌరునికి భారతదేశంలో జీవించడానికి సమాన హక్కులను కల్పించింది. భారతరాజ్యాంగాన్ని రూపొందించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య పాత్ర పోషించారు. మన భారత రాజ్యాం గం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులుపట్టింది. భారత రాజ్యాంగాని, భారత ప్రజలకుఆర్థిక, సామజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా సామజిక నాయ్యాన్ని ప్రోత్సహించేలా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను ప్రజలకు రక్షణ కవచలుగా రూపొందించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు రాజ్యాంగ విలువలను ప్రచారం చేయడమే ఈ రాజ్యాంగ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 ను " నేషనల్ లా డే " కూడా జరుపుకుంటారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచ తీర్థాల పేరిట ఢిల్లీలో అంబేద్కర్ స్మారక భవనం అంబేద్కర్జ న్మించినటు వంటిస్థలాని,అంబేద్కర్ ఇంటిని,ముంబైలో హిందూ మిల్క్ జామిన్ లో స్మారక భవనం, నాగపూర్లో దీక్ష భూమిని అభివృద్ధి చేయడం జరి గింది. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాల మేరకు పనిచేస్తుంది అని బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమన్లు యాదవ్ మంగళవారం పేర్కొన్నారు.

# నటుడు హీరో శ్రీతేజ్‌పై కేసు..

## పెళ్లి చేసుకుంటానని హీరో శ్రీతేజ్ మోసం చేశాడంటూ కూకట్‌పల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసిన యువతి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పెళ్లి చేసుకుంటానని హీరో శ్రీతేజ్ మోసం చేశాడంటూ కూకట్‌పల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసిన యువతి..బి ఎన్ ఎస్ 69,115(2),318(2) సెక్షన్ల కేసు నమోదు చేసిన పోలీసులు.. శ్రీతేజ్‌పై గతంలో కూడా కూకట్‌పల్లి పీఎస్‌లో కేసు ఉన్నట్లు తెలిపిన పోలీసులు..

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-11-2024


## అన్యాయం జరిగిన కార్మికుడు యాదగిరికి న్యాయం

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో షాపూర్ నగర్ ఇండస్ట్రీ ఏరియా "ప్లైవుడ్ సప్లయర్స్ షాప్" లో కార్మికుడు యాదగిరి గత కొన్ని సంవత్సరాలుగా పని చేశారు. ఈ క్రమంలో కార్మికుడు యాదగిరికి చేతి రెండు వేలుకు గాయం కావడంతో ప్లైవుడ్స్ సప్లయర్స్ యజమాన్యం హాస్పిటల్ కి తీసుకువెళ్లి వైద్యం కూడా చేపించకుండా నిర్లక్ష్యం చేశారు. ఆ తర్వాత కార్మికునికి నష్ట పరిహారం ఇవ్వకుండా "ప్లైవుడ్ సప్లయర్స్" ఓనర్ అబ్దుల్ గఫర్ ఖాన్ నిర్లక్ష్యం చేస్తూ పంపించేవారు, ఎవరికి చెప్పినా ఎవరు ఏమి చేయలెరు అని యాదగిరి ని ఏదో రకంగా ఇబ్బంది పెట్టేవారు. యాదగిరి కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికుడు యాదగిరి కి జరిగిన అన్యాయం గురించి తెలియజేసారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ప్లై వుడ్ సప్లర్" ఓనర్ అబ్దుల్ గఫర్ ఖాన్ దగ్గరికి వెళ్లి మాట్లాడి కార్మికునికి రావలసిన నష్ట పరిహారం, అలాగే వైద్య ఖర్చులు గురించి పలుమార్లు చర్చించి, కార్మికుడు యాదగిరి కి, 45,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు యాదగిరి మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్‌కు సన్మానం

**సన్మానించిన సాధన వేణి మహేందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజ్ యాదవ్ ని సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆదర్శనగర్ న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్ సాధనవేణి మహేందర్ యాదవ్ , పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్, పాక స్వామి యాదవ్, ఎడ్ల మహాలింగం యాదవ్, మణికంఠ గౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీల పట్ల జరుగుతుంది అని అన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రావలసిన వాటా విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో తెలంగాణ కర్ణాటక భారతదేశవ్యాప్తంగా జనాభా దామాషా పద్ధతిని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాటా కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనుకబడిన అణగారిన వర్గాలు పోరాడుతున్నారు. వాటా కోసం కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. భారతదేశ వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఇంకా అణగారిన వర్గాలకు సరైన వాటా కోసం పోరాడాలని నాగరాజు కి విన్నవించారు. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మా కాంగ్రెస్ పార్టీ బీసీ ఎస్టీ మరియు మైనార్టీలకు వెనుకబడిన అన్ని వర్గాలకు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన జనగణన చేపట్టి అన్ని వర్గాలకు రాజకీయం విద్యా ఉద్యోగ రంగాల్లో వాటా ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. త్వరలో జరగబోయే సర్పంచి జెడ్పిటిసి ఎలక్షన్లలో బీసీలకు మరియు అన్ని కులాల వారికి దామాషా పద్ధతి తో వాట కల్పించే విధంగా మేము కూడా ప్రభుత్వాన్ని అడిగి అన్ని ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం అధ్యక్షులు మధు యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, మైనార్టీ సంఘం ముస్తఫా, అశోక్ ముదిరాజ్, రజక సంఘం కృష్ణ, కుమ్మరి సంఘం దేవేందర్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శ్యామల వెంకటేష్..

**బీసీ కులస్తుల సంక్షేమం కోసం తాను శాయశక్తుల కృషి చేస్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఇప్పుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన సామల వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్యామల వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ కులస్తుల సంక్షేమం కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లా లోని అందరు బిసి కులస్తులను సంఘటితం చేసి బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బిసి లకు న్యాయబద్ధంగా రావలసిన హక్కుల సాధన కోసం అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు...



# అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

- రూ.24 కోట్ల విలువ చేసే 120 కేజీల నిషేధిత ఏపీడ్రేన్, మెఫీడ్రోన్ డ్రగ్స్ సీజ్
- బొంబాయి మార్కెట్లో సీజ్ చేసిన డ్రగ్స్ విలువ సుమారు 100 కోట్లు
- గతంలో మూతపడ్డ శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ ఫ్యాక్టరీలో కేమిస్ట్ నిపుణులతో గుట్టుగా డ్రగ్స్ తయారీ
- బొంబాయి, హైదరాబాద్ నగరాలకు చేరవేస్తుండగా గూడూరు టోల్ గేట్ దగ్గర మాటు వేసి మెరుపు దాడి
- రెండు హుండాయ్ వెర్నా, నాలుగు సెల్ ఫోన్లు ముగ్గురు నిందితుల అరెస్ట్ 5గురు పరారీ
- రాజేష్ చంద్ర రాచకొండ భువనగిరి జోన్ డిసిపి



ముంబై మార్కెట్లో 100 కోట్ల విలువ కలిగిన డ్రగ్స్ ముఠాను పట్టుకున్న రాచకొండ భువనగిరి పోలీసులు



డిసిపి రాజేష్ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణలో తిరుపతిగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి సన్నిధిలో చరిత్రలో కనివిని ఎరుగని డ్రగ్స్ కలకలం సృష్టించింది. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం శారాజిపేట గ్రామ శివారులో ఉన్న శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ కంపెని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహి ంచబడుతున్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఇండస్ట్రియల్ అధికారులు తనికీ చేసి మూతపడేశారు. కాగా ఈ మూతపడ్డ కెమికల్ కంపెనీ యజమాని వాసుదేవా చారి అతని స్నేహితుడు భాను ప్రసాద్‌తో జీడిమెట్లకు చెందిన ఇస్మా యిల్, అతని స్నేహితుడు కృష్ణారెడ్డి కలిసి కంపెనీ యజమాని స్నేహితుడైన భాను ప్రసాద్ తో కలిసి నిషేధిత డ్రగ్స్ కు చెందిన ఎపిడ్రెయిన్, మెఫా డ్రోన్ ముడి సరుకును కొనుగోలు చేసి అనుభవజ్ఞులైన కెమిస్టులు, డ్రగిస్తులు తనకు పరిచయమని, వారి సహాయ సహకారాలతో మార్కెట్లో విలువ కలిగిన సింథటిక్ డ్రగ్స్ తయారుచేస్తే తనకు బొంబాయిలో సల్మాన్ షేక్ డోలా అను అతని అనుచరుడు ఫైజాన్ అహ్మద్ ఇస్రార్ అహ్మద్ పరిచయమని సంప్రదింపులు నిర్వహించారు. తదనంతరం వీరందరూ రహస్య ప్రదేశంలో సమావేశమే డ్రగ్స్ తయారీకి కావలసిన ముడి సరుకులను కొనుగోలు చేసి గత కొన్ని నెలల క్రితం నుండి మూతపడ్డ కంపెనీలో గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్ తయారీకి పూనుకున్నారు. ఈ నేపథ్యంలో బొంబాయికి చెందిన ఫైజాన్ అహ్మద్ అలియాస్ ఫైజాన్ హైదరా బాద్ కొచ్చి వీరు తయారు చేసిన డ్రగ్స్‌లను రెండు మూడు పర్యాలు కొనుగోలు చేసుకొని పోయినట్లు తమ పరిశోధనలో తేలినట్లు యాదాద్రి భువనగిరి రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర మీడియా తో మంగళవారం తెలిపినారు. వారు గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు అత్యంత రహస్యంగా మూతబడ్డ శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ కంపెనీలో తయారుచేసిన 120 కేజీల నిషేధిత ఏపీడ్రెయిన్,మేపి డ్రోన్ లతో తయారుచేసిన డ్రగ్సను బొంబాయికి చెందిన ఫైజాన్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో తేలిందని అందులో భాగంగా తేదీ 25-11-2024న గుట్టు చప్పుడు కాకుండా రెండు వాహనాలలో గూడూరు టోల్గేట్ తప్పించి దొడ్డి దారిన పగిడిపల్లి రైల్వే అండర్ పాస్ రోడ్డు ద్వారా బీబీనగర్ వైపు వెళుతున్నట్లు సమాచారం తెలుసుకున్న బీబీనగర్ పోలీసులు, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు మెరుపు దాడి చేసి కార్లలో ప్రయాణిస్తున్న కృష్ణారెడ్డి,బొంబాయి కి చెందిన ఫైయిజన్, సునీల్ ల వాహనాల అడ్డుకొని తరలిస్తున్న 100 కేజీల నిషేధిత ఎఫి డ్రెయిన్, మెఫీ డ్రోన్ డ్రగ్స్ లను అదుపులో తీసుకొన్నామని భువనగిరి డిసిపి సతీష్ చంద్ర మీడియాతో వెల్లడించారు. అంతేగాక యాదగిరి గుట్ట పోలీసులకు ఈ సమాచారాం అందియటంతో శారాజ్ పేట లోకల్ కి ఉన్న కెమికల్ కంపెనీలో ఉన్న 15 కేజీల నిషేధిత డ్రగ్స్ పౌడర్ ను వారు స్వాధీనపరచుకున్నట్లు భువనగిరి డి సీ పీ సతీష్ చంద్ర మీడియాతో తెలిపారు. అంతేగాక మరో ఐదు కేజీల డ్రగ్స్ జీడిమెట్ల కు చెందిన ఇస్మాయిల్‌కు అందజేసినట్లు భాను ప్రసాద్ తమ విచారణలో తెలిపినట్లు తెలిపారు. ఈ సమాచారాన్ని జీడిమెట్ల పిఎస్‌కు బీబీనగర్ పోలీసులు అందజేయడంతో ఇస్మాయిల్ ను అదుపులో తీసుకొని అతని వద్ద ఉన్న ఐదు కేజీల ఏపీ డ్రైన్, మెఫీ డ్రోన్ డ్రగ్ ను స్వాధీనపరచుకున్నట్లు డిసిపి వివరించారు. అంతర్ రాష్ట్ర డ్రగ్స్ ముఠా సభ్యులైన బోడుప్పల్‌కి చెందిన నేతి కృష్ణారెడ్డి, చెప్పురు సునీల్ లతోపాటు బొంబాయి కి చెందిన ఫైజాన్ అహ్మద్ ఇస్రార్ అహ్మద్ లను అదుపు తీసుకొని కేసు నమోదు చేసినట్లు డిసిపి రాజేష్ చంద్ర వివరించారు. అంతేగాక శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ ఫ్యాక్టరీ యజమాని వాసుదేవా చారి, తో పాటు, భాను ప్రసాద్, బొంబాయి కి చెందిన సల్మాన్ సలీం షేక్ డోలా, అతని సహచరుడు సల్మాన్, సత్యనారాయణలు తప్పించుకున్నారని వారిని త్వరలో అదుపులో తీసుకుంటామని డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. అంతేగాక ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వెలుగు చూసిన డ్రగ్ రాకెట్ మూలాలను ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేస్తామని రాజేష్ చంద్ర తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీ ఏ జి ఏఎన్‌బి సీతారామ్, భువనగిరి ఏసిపి, డి.ఎస్.పి.టి.జి ఏఎన్ బి,సిహెచ్ శ్రీధర్, భువనగిరి రూరల్ సిఐ లు చంద్రబాబు, సంతోష్ కుమార్, టౌన్ సిఐ సురేష్ కుమార్ లతోపాటు, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టిజి ఏ ఎం బి ఇన్స్పెక్టర్ పి రమేష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, జయరాజు నవీన్ కాంత్, పిసీలు, మధు సుబ్బం ఉదయం పాల్గొన్నారు. గత నెల రోజులుగా డ్రగ్ రాకెట్ ముఠాను పట్టుకోవడంలో కృషి చేసినందుకు డిసిపి సతీష్ చంద్ర అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించబడుతున్న ఫార్మా కంపెనీలతో పాటు కెమికల్ కంపెనీల వివరాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో సమాచారం తీసుకుని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ వ్యవహారంలో ప్రజలకు తెలిసిన సమాచారం పోలీసులకు అందజేస్తే వారి సమాచారాన్ని గోగొవ్యంగా ఉంచి వారికి రివార్డ్ లను అందజేస్తామని భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు.

## 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు



న్యూఢిల్లీ: నాలుగు రాష్ట్రాలకు చెందిన ఆరు రాజ్యసభ ఖాళీలకు డిసెంబర్ 20న ఉపఎన్నికలు జరుగుతాయని ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. వైఎస్ఆర్‌సిపి సభ్యులైన మోపిదేవి వెంకట రమణారావు, బీద మస్తాన్ రావు యాదవ్, ఆర్ కృష్ణయ్య ఈ ఏడాది ఆగస్టులో తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఖాళీలు ఏర్పడ్డాయి. బీద మస్తాన్‌రావు, ఆర్ కృష్ణయ్యల పదవీకాలం 2028 జూన్ 21న ముగియనుండగా మోపిదేవి వెంకటరమణ 2026 జూన్ 21న పదవీ విరమణ చేయాల్సి ఉంది. బిజూ జనతా దళ్ నుంచి బహిష్కరణకు గురైన సుజీత్ కుమార్ తన పదవికి రాజీనామా చేసిన దరిమిలా ఒడిశాలో ఒక రాజ్యసభ స్థానానికి ఖాళీ ఏర్పడింది. ఆయన పదవీకాలం 2026 ఆప్రిల్ 2న ముగియవలసి ఉంది. కోల్‌కతాలో మహిళా డాక్టర్ హత్యాచార ఘటనపై టిఎంసికి చెందిన జవహర్ సర్కార్ రాజీనామా చేయడంతో పశ్చిమ బెంగాల్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ఖాళీ ఏర్పడింది. ఆయన కూడా 2026 ఏప్రిల్‌లో రాజీనమా చేయాల్సి ఉంది. ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందడంతో బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యుడు క్రిషన్ లాల్ పన్వర్ తన పదవికి రాజీనామా చేయగా ఆ రాష్ట్రంలో ఒక స్థానానికి ఖాళీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి ప్రభుత్వం, ఒడిశాలో బిజెపి ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన నేపథ్యంలో రాజ్యసభ ఉప ఎన్నికలపై ఆయా రాష్ట్రాలలో ఆ రెండు పార్టీలదే పైచేయి కానున్నది. పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి, హర్యానాలో బిజెపి అధికారంలో ఉన్నాయి.

## 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శంషాబాద్ దగ్గర రంగారెడ్డి జిల్లా తెలంగాణ భవన్ లో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన (29-11-2024)నాడు జరిగే దీక్షా దివస్ సన్నాహక సమావేశనికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహమూద్ అలీ, పటోళ్ల సబిత ఇంద్ర రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, రవి యాదవ్ శేలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. రంగారావు మాట్లాడుతూ నవంబర్ 29 నా తెలంగాణ గురించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి తెలంగాణ సాధించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిడిపి పార్టీలో ఉండి కూడా అప్పుడు తెలంగాణ కెసిఆర్ వల్లనే వచ్చిందని సోనియా గాంధీ బలి దేవత అని అన్నారు అనుకోకుండా ముఖ్యమంత్రి అవగానే మెమొరీ లాస్ అయినట్టుంది తర్వాత సోనియా గాంధీ దేవత అని తెలంగాణ ఇచ్చిందని, కేసీఆర్ వల్ల కాదని అంటున్నారు ఈ నెల 29వ తేదీన నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసే విధంగా చేసి ముఖ్యమంత్రి కి జ్ఞానోదయం కలిగి కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని గుర్తొచ్చే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, రామకృష్ణ, అల్వాల్ గిరిబాబు, మనీష్, పర్వతాలసతీష్ కుమార్, రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు...

## ఓటర్ జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం

**ఎంపీడీవో ఆర్ రమాదేవి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సప్లమెంటరీ ఫోటో ఓటర్ల జాబితాపై ఎంపీడీవో ఆర్ రమాదేవి,మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల వారీగా నూతనంగా రూపకల్పన చేసిన ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పుల గురించి ప్రస్తావించడం జరిగింది. ఓటర్ లిస్ట్ పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటసుబ్రహ్మణ్యం శాస్త్రి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, బీఆర్ఎస్ నాయకులు ఇటికల శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి, టిడిపి పార్టీ నాయకులు మైనేని రవికుమార్ తదితరులు ఉన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
27-11-2024


## బస్ డిపో సాధన కోసం సంకల్ప దీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

నేడు తిరుమలగిరి అంబేద్కర్ చౌరస్తా యందు బస్ డిపో నిర్మాణం కోసం ఒక్కరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో సాధన కోసం, సంకల్ప దీక్ష కార్యక్రమంనీ ఈ ప్రాంత ప్రజానీకమంతా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి ప్రాంతమంతా అన్ని విధాల అభివృద్ధి అవ్వటానికి అవకాశాలు ఉన్నాయి.అనేక వనరులు కూడా ఉన్నాయి. తిరుమలగిరి మండలం అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు సంకల్ప దీక్షలో మీ వంతు బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యావంతులు, మేధావులు, సామాజిక వాదులు ,కుల సంఘాల నాయకులు, పార్టీలకు అతీతంగా పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఈ మెసేజ్ ని ఆహ్వానంగా భావించి తప్పకుండా హాజరు కావాలని కోరుతున్నాం.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే నేడు ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు అన్ని వర్గాల వారికి సమాన హక్కులు ఆమోదించబడ్డాయని ఆయన అన్నారు. బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న భారతదేశాన్ని అంబేద్కర్ తో పాటు పలువురు రాజ్యాంగన్ని నూతనంగా రచించడం మూలంగానే నేడు భారతదేశంలో అణగారిన వర్గాల వారికి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించబడ్డాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ జుమ్మిలాల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మూల అశోక్ రెడ్డి, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ప్రేమ ప్రసాద్, బత్తుల శ్రీనివాస్, శాగంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో అభివృద్ధి చెందాలి

### ఎంజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



రాజ్యాంగ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు అభివృద్ధి లోకి రావాలని ఎంజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఎంజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగ అమలు చేయబడిన 75 సంవత్సరాల కాలంలో నేటికి ఆకలి కి అలమటిస్తున్న ప్రజల కు మూడు పుటల అన్నం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం మగ్గుతున్న కనీసం వైద్య సదుపాయాలు లేక జబ్బుల బారిన పడ్డ వారికి వైద్యం అందక ప్రాణాలు గాలిలో కలుస్తున్నయని తెలిపారు. భారత దేశంలో నేటికీ సుమారు 12 కోట్ల మంది ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగంతో కొట్టుమిట్టడుతున్నారని తెలిపారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరూ అందుకొని విద్యా వైద్య ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు భూ కేటాయింపులు రద్దు బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)..

కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరమని, ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని, ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయని రెండు పార్టీలపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతో మంది జర్నలిస్టులు అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రూ.12,400 కోట్ల మాటేమిటి?

(మొదటి పేజీ తరువాయి)..



నిస్పృహలో కూరుకుపోయారని ఎద్దేవా చేశారు. 'మీరు కోరుకున్న ముఖ్యమంత్రి పదవి లభించింది, కావాల్సినంత దోపిడీ జరుగుతోంది అయినా ఇంకా ఎందుకు మమ్మల్ని అదేపనిగా తిడుతున్నారు?' అంటూ రేవంత్‌ను ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వం అదానీకి ప్రాజెక్టులను అప్పజెప్పిందంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జాతీయ రహదారులు, రక్షణ శాఖకు చెందిన ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలా అనుమతులనిస్తుందంటూ ప్రశ్నించారు. సీఎం చెప్పిన విద్యుత్ ప్రాజెక్టులను కూడా కేంద్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. తాము అనుమతులు ఇవ్వని డ్రైపోర్టుకు అనుమతులు ఇచ్చినట్టు రేవంత్ చెప్పటం హాస్యాస్పదమని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ నుంచి మొదటి దశలో రూ.15 వేల కోట్లు, రెండో దశలో రూ.16 వేల కోట్ల పెట్టుబడులను డేటా సెంటర్ ఏర్పాటు కోసం స్వీకరించామని వివరించారు. దాన్ని కూడా అదానీ డేటా సెంటర్ అని సీఎం చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇలా అవగాహనారాహిత్యంతో ఆయన మాట్లాడటం సిగ్గు చేటని దుయ్యబట్టారు. గతంలో తాను దావోస్‌లో అదానీని కలిసింది వాస్తవమేననీ, అయితే ఆ తర్వాత ఆయన కంపెనీల స్వభావం తెలిసి పెట్టుబడులను తిరస్కరించామని స్పష్టం చేశారు. ఆ రకంగా తాము అదానీకి 'రెడ్ సిగల్' వేస్తే, రేవంత్ ఆయా కంపెనీలకు 'రెడ్ కార్పెట్' వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ ఇచ్చిన విరాళాన్ని తిరస్కరిస్తున్నామంటూ చెబుతున్న సీఎం%'%' ఆయన ఇచ్చిన చెక్కును 38 రోజులపాటు ఎందుకు క్యాష్ చేయలేదని ప్రశ్నించారు. అంటే ఆ డబ్బులు కాజేసేందుకు కుట్రలు పన్నారా? అని నిలదీశారు. అదానీతో రూ.12,440 కోట్ల ఒప్పందాలు చేసుకున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి%'%'పంప్‌డ్ స్టోరేజీ పాలసీలో భాగంగా సంబంధిత అగ్రిమెంట్లు చేసుకున్నామని చెబుతున్నారనీ, వాస్తవానికి అలాంటి విధానమేదీ తెలంగాణలో లేదని విమర్శించారు. ఇలాంటి అంశాల గురించి ప్రశ్నిస్తే%'%' తనను సైకో అంటూ సీఎం తిడుతున్నారనీ, అలాంటప్పుడు ఆయన శాడిస్టా..? అని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకే ఢిల్లీ వెళుతున్నానంటున్న రేవంత్, ఇప్పటికి 28 సార్లు అక్కడికి వెళ్లారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇన్నిసార్లు వెళ్లిన సీఎం%'% కనీసం 28 పైసలైనా తేలేకపోయారని విమర్శించారు.

# రాజ్యాంగం 'నిరంతరం పారే ఏరు'

(మొదటి పేజీ తరువాయి)..

స్వతంత్ర భారత్, ప్రజల అవసరాలు మారుతాయని, సవాళ్లు మారతాయని వారికి తెలుసు. దానిని సజీవ, నిరంతరం పారే ఏరుగా చేశారు' అని మోడీ చెప్పారు.

### ప్రతి ప్రభుత్వ విభాగం రాజ్యాంగం నిర్దేశిత పాత్ర పోషించాలి: సిజెఐ

ప్రభుత్వంలోని ప్రతి విభాగం అంతర్ వ్యవస్థ సమతౌల్యతను పాటించడం ద్వారా తనకు రాజ్యాంగం నిర్దేశించిన పాత్రను గౌరవించాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా మంగళవారం ఉద్బోధించారు. దేశ రాజధానిలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో సిజెఐ ప్రసంగిస్తూ, ప్రభుత్వంలోని ప్రతి విభాగం స్వ తంత్ర కక్షలో తిరిగి ఉపగ్రహం కాదని, సంబంధిత వ్యవ స్థ అని పేర్కొన్నారు. 'రూపకల్పన ద్వారా రాజ్యాంగం ఎన్నికల చట్టాల లోటుపాట్ల నుంచి న్యాయవ్యవస్థకు రక్షణ కల్పిస్తున్నది. ఇది నిర్ణయాలు దురుద్దేశాల రహితంగా, నిష్పక్షపాతంగా, రాజ్యాంగం, చట్టాల మార్గదర్శకత్వంలో సాగేలా చూస్తుంది. అదే సమయంలో ప్రభుత్వంలో ప్రతి శాఖ స్వతంత్ర కక్షలోని ఉపగ్రహం కాకుండా, ప్రత్యేకతతో పని చేసే సంబంధిత వ్యవస్థ. ప్రతి విభాగం అంతర్ వ్యవస్థ సమతౌల్యత పాటిస్తూ రాజ్యాంగం తనకు నిర్దేశించిన విశిష్ట పాత్రను గౌరవించాలి. న్యాయవ్యవస్థ స్వతంత్రత ఒక ఎత్తైన గోడ వలె కాకుండా ఒక ఉత్ప్రేరకంగా పని చేస్తుంది' అని సిజెఐ అన్నారు. భారతీయ న్యాయస్థానాల్లో నమోదు అవుతున్న కేసుల సంఖ్య 'బాగా అధికంగా' ఉంటున్నాయని, ఈ ఏడాదిలోనే న్యాయవ్యవస్థ జిల్లా కోర్టుల్లో 208 వేల కోట్లకు పైగా కేసులు, హైకోర్టుల్లో దాదాపు 16.6 లక్షల కేసులు, సుప్రీం కోర్టుల 54 వేల కేసులు వచ్చాయని ఖన్నా తెలియజేశారు. అందువల్ల జిల్లా కోర్టుల్లో 4.54 కోట్లకు పైగా కేసులు, హైకోర్టుల్లో 61 లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం ఆశ్చర్యకరం కాదని ఆయన చెప్పారు. గడచిన సంవత్సరంలోనే మన జిల్లా కోర్టులు 20 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు, 8 లక్షలకు పైగా సివిల్ కేసులను పరిష్కరించాయని ఆయన తెలిపారు.




ఇక సుప్రీం కోర్టులో కేసుల పరిష్కారం రేటు 95 శాతం నుంచి 97 శాతానికి పెరిగిందని సిజెఐ వెల్లడించారు. ఈకేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్టులు: కేంద్రమంత్రి రామ్మోహన్



హైదరాబాద్: వరంగల్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రకటన చేశారు. ఢిల్లీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణలో విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నామన్నారు . వరంగల్‌లో కచ్చితంగా ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి చెప్పారు. వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు ఆదనంగా కొత్తగూడెం దగ్గర ఎయిర్‌పోర్ట్‌కు అనువైన స్థలం ఉందని సీఎం చెప్పారన్నారు. త్వరలో కొత్తగూడెంకు సాంకేతిక బృందాన్ని పంపుతామని అయన పేర్కొన్నారు. పెద్దపల్లిలో విమనాశ్రయం ఏర్పాటుకు కొన్ని సమస్యలు ఉన్నాయి అని కేంద్రమంత్రి రామ్మోహన్ చెప్పారు .

## జీడిమెట్లలో భారీ అగ్నిప్రమాదం

### ప్లాస్టిక్ పరిశ్రమలో చెలరేగిన మంటలు తప్పిన ప్రాణనష్టం..

### పూర్తిగా కాలిబూడిదైన పరిశ్రమ భవనం



**కుత్బుల్లాపూర్:** ఓ ప్లాస్టిక్ పరిశ్రమలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు పరిశ్రమ మొత్తం వ్యాపించి పరిశ్రమను అగ్నికి ఆహుతి చేశాయి. మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు మంటలు అదుపులోకి రాకపోవడంతో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ప్రజలు, పారిశ్రామికవేత్తలు వ్యాపారస్తులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు అగ్నిమాపక సిబ్బంది అలుపెరగకుండా శ్రమించిన మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోయినా పరిశ్రమ యాజమాన్యానికి భారీ ఆస్తి నష్టం జరిగింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఎస్ఎస్వి పరిశ్రమలో సంచుల తయారీ ప్రక్రియ నడుస్తుంది. రోజులాగా మంగళవారం పనిచేస్తుండగా మధ్యాహ్న సమయంలో షార్ట్ సర్క్యూట్ వలన ఒక్కసారిగా మూడో అం తస్తులో మంటలు చెలరేగాయి. మొత్తం 3 అంతస్తుల భవనం చుట్టుముట్టడంతో భవనం పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. కింద అంతస్తులో అధిక మొత్తంలో పాలిథిన్ సంచుల తయారీకి ఉపయోగించే ముడి సరుకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మధ్యా హ్నం నుండి రాత్రి వరకు ఎగిసిపడుతున్న మంటలకు భవనం ఒక వైపు కూలిపోయింది. 7 ఫైర్ ఇంజన్లు, 40 వాటర్ ట్యాంకర్లకు పైగా నీటిని ఉపయోగించిన అగ్ని అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. స్థానిక పారిశ్రామికవేత్తలు సైతం వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. హూ కావడంతో సహాయ క చర్యలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన తీవ్రంగా శ్రమించిన ఫైర్, జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్ సిబ్బంది, నాలుగు పోలీస్ స్టేషన్ల కు సంబంధించిన పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఇటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. బాలానగర్ ఏసిపి హనుమంతరావు ఘటన స్థలాన్ని పరిశీలించి ముందస్తుగా నీటి సరఫరాకు ఆదేశించారు. దులపల్లి రోడ్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ప్రత్యక్షంగా చర్యలు చేపట్టారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066